


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శుక్రవారం, 21 నవంబర్ 2025

పేజీలు 16







# డంపింగ్ యార్డ్ కాదు ఇది..

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి...

ఆసుపత్రిలోని ధర్మశాల సమీపంలో డంపింగ్ యార్డ్‌ను తలపిస్తున్న వైనం

### చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

పట్టించుకోని అధికార యంత్రాంగం

విలువైన వాటిని సైతం పడేసిన అధికార యంత్రాంగం

పడకేసిన పర్యవేక్షణ

**అనంతపురం, మేజర్ న్యూస్**

అనంతపురం నగరంలో రెండు డంపింగ్ యార్డులు తయారయ్యాయి. ఒక డంపింగ్ యార్డ్ ల చేరుతున్న చెత్తను తొలగించేందుకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున చొరవ చూపుతోంది. కానీ నగరంలోని నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని ధర్మశాలకు సమీపంలో కొత్తగా డంపింగ్ యార్డ్ను తలపించే విధంగా అత్యంత నూతనంగా తీర్చిదిద్దుతున్న ప్రస్తుత కాంట్రాక్టర్ వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది.. పర్యవేక్షించాల్సిన అధికారులు పూర్తిగా నిద్రావస్థలో ఉండడంతో ప్రస్తుత కాంట్రాక్టర్ వ్యవహారం ఆడింది ఆట పాడింది పాటగా మారింది.

2

# అమృత్ పనులను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : అమృత్ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఇంజనీరింగ్ సెక్టార్ పై పబ్లిక్ హెల్త్, నగరపాలక సంస్థ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పబ్లిక్ హెల్త్ పరిధిలో సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను వేగవంతం చేయాలని, గుత్తి, గుంతకల్లు పట్టణాల్లో జరుగుతున్న పనులను వేగంగా చేపట్టాలని ఆదేశించారు. అనంతపురం, గుత్తి, గుంతకల్లు, కళ్యాణదుర్గం పట్టణ పరిధిలో పెండింగ్ ఉన్న లెగిసి వేస్ట్ పై దృష్టి పెట్టి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అమృత్ 2 పనులు, ఏఐబి పనులకు సంబంధించి పెండింగ్ ఉండకుండా చేపట్టాలని, ఆయా పనుల్లో ప్రతివారం పురోగతి తీసుకురావాలని, అలసత్వం లేకుండా పనులు చేపట్టాలని సూచించారు. మున్సిపాలిటీలలో నీటి, ఇతర పన్నుల వసూళ్లను చేయాలని, ఇందులో మరింత పురోగతి తీసుకురావాలన్నారు.




# ఘనంగా సందా రాఘవ జన్మదినోత్సవం

మొదటిసారి వందలాదిమంది అభిమానుల మధ్య వేడుకలు

- పలుసేవ కార్యక్రమాలు ఏర్పాటు
- మీ అందరి అభిమానాలు వెలకట్టలేనివి
- మీ అభిమానం చూస్తుంటే నా జన్మ తరించింది
- కూటమి ప్రభుత్వ సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- ప్రముఖ టిడిపి, చేనేత నాయకులు సందా రాఘవ

**శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధి /ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** మీ అభిమానం చూస్తుంటే నా జన్మ తరించింది.... దీంతో నాలో మరింత సేవ చేసే బాధ్యతను మరింత పెంచింది... కూటమి ప్రభుత్వ సహకారంతో మీ సమస్యల పరిష్కారానికి సాధ్యమైనంత మేర ఎల్లవేళలా కృషి చేస్తానంటూ ప్రముఖ చేనేత టిడిపి నాయకులు సందా రాఘవ పేర్కొన్నారు.సందా రాఘవ పుట్టినరోజు వేడుకలు కూటమి నాయకులు, అభిమానుల మధ్య ధర్మవరం పట్టణంలోని కొత్తపేటలో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. మొదటిసారి ప్రజల మధ్య జన్మదిన వేడుకలు నిర్వహించడం అందుకు వేలాదిమంది తరలి రావడంతో సంద రాఘవ ఆనంద డోలికల్లో మునిగితేలారు. తన సోదరుడు సందా రవి అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి

మిగతా 4లో

## వారసుడు...

04 పేజీలో

ప్రపంచ వారసత్వ వారోత్సవాల సందర్భంగా డిస్కవర్ అనంతపురం అనిల్ కుమార్ కృషి పై 'నేటి దినపత్రిక సూర్య' ప్రత్యేక కథనాలు






# కాసులు కురిపిస్తున్న 23వ సచివాలయం..

### సెల్లార్ అనుమతులు లేని బహుళ అంతస్తుల నిర్మాణాలపై చర్యలు శూన్యం...

ఆమ్యామ్యాలతో సరిపెడుతున్న వైనం..

అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : సెల్లార్ నిర్మిస్తున్న సరే అటువైపు కూడా కన్నెత్తి చూడడం లేదు. టెక్నికల్ గా తప్పించుకునేందుకు మాత్రం లేదనుకుంటా ఒక నోటీ సు.. ఆ తర్వాత చుట్టపు చూపుగా ఇన్స్పెక్షన్. అంతే ఆపై ఎలాంటి చర్యలు ఉండవు. మరి ఆ నోటీసుకి ఏమ ని సమాధానం ఇచ్చారు. ఇన్స్పెక్షన్ అనంతరం ఎలాంటి చర్యలు తీసుకున్నారన్న ప్రశ్నలు వీరిని అడిగితే ముఖం తిప్పుకుంటున్నారు. ఫోన్లు చేసిన కనీసం స్పందించరు. సమాధానం ఇవ్వరు. 23వ సచివాలయ ఉద్యోగ సిబ్బంది విధులలో పారదర్శకత ఏ కోసానా కానరాదు. అయినా సరే.. నగరపాలక సంస్థ ఉన్నతాధికారులు టౌన్ ప్లానింగ్ అధికారులు సైతం వీరిపై ఎలాంటి చర్యలు తీసుకోరు. కారణం తెలియంది కాదు. అదేమీ చిదంబరహస్యం అంతకంటే కాదు. అందుకే కాబోలు అనుమతులు లేకుండా కమలానగర్ లో బహుళ అంతస్తుల భవనాన్ని యదేచ్చగా నిర్మించేస్తున్నారు. ఇప్పటికైనా నగరపాలక సంస్థ ఉన్నతాధికారులు స్పందిస్తారా..?



అనంత నగరంలోనే అత్యంత కమర్షియల్ ప్రాంతమైన కమలానగర్ పరిసరాలను కలిపి ఉన్న 23వ సచివాలయం అక్కడి ఉద్యోగ సిబ్బందికి కాసులు కురిపిస్తోంది. అనంత నగరపాలక సంస్థకు అనుబంధంగా పనిచేస్తున్న సచివాలయంలో ఎక్కడ పారదర్శకత కనిపించదు. విచ్చలవిడిగా బహుళ అంతస్తుల భవనాల నిర్మాణాలు జరుగుతున్న ఇక్కడి ఉద్యోగ సిబ్బందికి పట్టదు. ఎలాంటి చలానా కట్టకుండా అనుమతులు పొందకుండా..

# పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధచూపాలి

**-రాష్ట్ర అధికారుల ఆదేశాలను వార్డెన్లు, ప్రిన్సిపల్స్ విధిగా పాటించాలి**

**-జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం.శ్రీనివాసరావు**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా గిరిజన సంక్షేమ వసతి గృహాలు, గురుకుల, ఆశ్రమ, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్యంపై వార్డెన్లు, ప్రిన్సిపల్స్ ప్రత్యేక దృష్టి సారించాలని.. ప్రతి రోజు వివరాలను ఎప్పటికప్పుడు ఈఎంఆర్ఎస్ యాప్‌లో పొందుపరచాలని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం.శ్రీనివాసరావు తెలియజేశారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు 18న నిర్వహించిన వెబెక్స్ సమావేశంలో అనేక అంశాలను తెలియజేశారని, ముఖ్య ప్రతి రోజు సంక్షేమ వసతి గృహాలు, గురుకుల, ఆశ్రమ, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రతి రోజు వంటగది, ఆవరణం, వసతి గదులు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు స్వచ్ఛమైన ఆహారం అందించాలని, వ్యర్థ పదార్థాలను తొలగించాలని,విద్యార్థుల అనారోగ్యాల విషయాలను ప్రతి రోజు



ఈఎంఆర్ఎస్‌లో నమోదు చేయాలన్నారు. కిరాణా సామాగ్రి నిల్వ, విద్యాసంస్థల ప్రాంగణ్య పరిశుభ్రత, మురుగునీటి నిల్వ, తాగునీటి నిల్వ, మరుగుదొడ్ల శుభ్రత అంశాలను వారానికి ఒకసారి ఈఎంఆర్ఎస్‌లో నమోదు చేయాలన్నారు. తాగునీటి టిడిఎస్ స్థాయి, బ్యాక్టీరియల్ కాలుష్యం, వాటర్ ట్యాంకుల పరిశుభ్రత, ఫ్లోరింగ్–పైకప్పు లీకేజీ, పగళ్లు ఉడిపోవడం, తలుపులు, కిటికిల పరిస్థితి, దోమల నివారణ, విద్యుత్ సౌకర్యాలపై ప్రతి నెలకు ఒకసారి ఈఎంఎఆర్‌స్‌లో పొందుపరచాలని తెలిపారు.వసతి గృహాలు, పాఠశాలల్లోని డార్మెటరీలు, పకడల సంఖ్య గదులు, విద్యార్థులకు ఏదైనా అనారోగ్యము, ఆహారం, కలుషిత నీరు వివరాలను యాప్‌లో నమోదు చేయాలని, అనార్యోగానికి గురైన విద్యార్థులను వెంటనే ఏఎన్ఎం ద్వారా వివరాలను నమోదు చేయాలని రాష్ట్ర డైరెక్టర్ ఆదేశాలు ఉన్నాయని శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్ర గిరిజ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులను ఆదేశాలను.. ఉమ్మడి జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల వార్డెన్లు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలల ప్రిన్సిపల్స్ తప్పనిసరిగా పాటించి..ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆయన తెలిపారు.

# చదువే.. విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీసుకెళుతుంది

**- ప్రిన్సిపల్ సిస్టర్ సెల్వ మేరీ**

**సెయింట్ ఆన్స్ పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ బాలల దినోత్సవం**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** చదువు మాత్రమే విద్యార్థులను పేదరికం నుండి..ఉన్నత శిఖారాలకు తీసుకెళ్లుతుందని సెయింట్ ఆన్స్ పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ సేల్వా మేరీ పేర్కొన్నారు. అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవాన్ని.. గురువారం నగరంలోని కళ్యాణదుర్గం రోడ్డులో ఉన్న సెయింట్ ఆన్స్ మీడియం ఇంగ్లీషు పాఠశాలలో ప్రిన్సిపల్ సిస్టర్ మేరీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు తాడిపత్రి వెంకట రెడ్డి, కళా భూషణ్ డాక్టర్ అంకె రామలింగమయ్య హాజరై విద్యార్థులకు చదవడం.. హక్కు అని... విద్యార్థి వయస్సులో బాగా కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకుంటే.. ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని..పద్య,గేయ ,గాన రూపంలో విద్యార్థులకు తెలిపారు. అనంతరం 2024–25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పబ్లిక్



పరీక్షల్లో తెలుగు సబ్జెక్టులో 97 నుండి 100 మార్కులు వచ్చిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రశంసా పత్రము, మెడల్స్ ,పుస్తకాలను జ్ఞాపికలను వారు బహుకరించారు. ప్రిన్సిపల్ సిస్టర్ సెల్వా మేరీ మాట్లాడుతూ విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే... శ్రమ, పట్టుదల, నైపుణ్యం, క్రమశిక్షణను అలవార్చుకోవాలని సూచించారు. విద్యార్థి వయస్సులో చదువుకోడం, అత్యుత్తమ ప్రతిభ కరబచడం హక్కు అని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులను, పాఠశాల ప్రిన్సిపల్, తెలుగు ఉపాధ్యాయురాలు గాయత్రీకి శాలువా కప్పి మెమెంటోలు అందచేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

**వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన**

# పురం వైసిపి నియోజకవర్గ ఇంచార్జ్ దీపిక



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** తాడేపల్లిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ హిందూపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ దీపికా నేత వేణు రెడ్డి. ఈ సందర్భంగా ఇటీవల హిందూపురంలో వైఎస్ఆర్సిపి కార్యాలయంపై జరిగిన దాడి గురించి జగన్మోహన్ రెడ్డికి వివరించారు. కార్యకర్తలకు మనోధైర్యం నింపాలని అధినేత సూచించినట్లు వారు తెలిపారు.

## నేడే గుండ్లపల్లి గ్రామంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమం

**పాల్గొనున్న వైసిపి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు మెడికల్ కాలేజీ లు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉరవకొండ నియోజవర్గ ఇన్చార్జ్ వైసిపిమాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి మరియు జిల్లా అధికార ప్రతినిధి సిపి వీరన్న, మండల పరిశీలకులు ఉరవకొండ ఎంపీపీ నరసింహులు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు జల్లపల్లి దేవేంద్ర హాజరవుతున్నారు. కావున మండలంలోని జడ్పిటిసి, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, సర్పంచులు మండల కమిటీ సభ్యులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు, కొత్తగా నియమించబడ్డ గ్రామ కమిటీ అధ్యక్షులు మరియు సభ్యులు, మండలంలోని అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు హాజరై ఈ కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా మండల కన్వీనర్ మచ్చప్ప కోరారు.

# విద్యార్థులు గ్రంథాలయాలతో విజ్ఞానాన్ని పెంచుకోవాలి

**- ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు - విజేతలకు బహుమతి ప్రదానం**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** విద్యార్థులు గ్రంథాలయాలకు రావడం నిత్యం అలవాటుగా చేసుకోవాలని, వాటి ద్వారా జ్ఞానాన్ని పెంచుకొని తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి హెచ్ ఈశ్వరప్ప, ఇన్చార్జి హెచ్ఎం మంజుల, లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, కార్యదర్శి వేదమూర్తి అన్నారు. గురువారం శాఖ గ్రంథాలయం ఉరవకొండలో గ్రంథాలయ అధికారి వై ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ హెచ్ ఈశ్వరప్ప, ఇంచార్జ్ హెచ్ఎం మంజుల, లైన్స్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, వేదమూర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ నిరుద్యోగులకు గ్రంథాలయాలు ఎంతో తోడ్పాటు అందిస్తాయని, వాటిని వినియోగించుకొని అభివృద్ధి పథంలో ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు. అధ్యాయనం, అభ్యాసం మనిషి కోరుకున్న లక్ష్యాల వైపు నడిపిస్తాయని, ఆ రెండింటిని అందించే ఏకైక నిలయం గ్రంథాలయం అని దిశా నిర్దేశం చేశారు. ఇన్చార్జి హెచ్ఎం మంజుల మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వారం రోజుల పాటు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించడం, అందులో విద్యార్థిని విద్యార్థులకు విలువైన సమాచారం అందించడం గొప్ప అవకాశంగా భావిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు, నిరుద్యోగులు గ్రంథాలయాలను వినియోగించుకుని తమ భవిష్యత్తును ఉత్తమ మార్గం వైపు తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు. వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథులతో బహుమతి ప్రధానం చేయించారు. గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా గ్రంథాలయ అధికారి వై ప్రతాప్ రెడ్డి వారోత్సవాలు ఘనంగా పూర్తి చేసేందుకు సహకరించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, గ్రంథ పాలకులు పాల్గొన్నారు.

## ధర్మ తేజను వివాహ వేడుకలకు ఆహ్వానించిన మాజీ ఎంపిటిసి లక్ష్మీదేవమ్మ



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం యువ నాయకుడు ధర్మ తేజను కుందుర్పి మాజీ ఎంపిటిసి లక్ష్మీదేవమ్మ కుమారుని వివాహానికి ఆహ్వానించారు. పట్టణంలోని ప్రజా వేదికలో చౌలం మల్లికార్జున, మాజీ ఎంపీపీ దండా వెంకటేశులు, టిడిపి నాయకులను తదితరులను వివాహ వేడుకలకు టిడిపి నాయకులను తదితరులను వివాహ వేడుకలకు ప్రజావేదికలో ఆహ్వానించారు.

## ముగిసిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** విద్యార్థులు నిత్యం గ్రంథాలయాలకు హాజరై అందుబాటులో ఉన్న పుస్తకాలు, వార్తాపత్రికలను చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని గ్రంథాలయ అధికారి తలారి వన్నూరు స్వామి, ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం పయజు న్నిసా తెలిపారు . గ్రంథాలయ అధికారి తలారి వన్నూరు స్వామి ఆధ్వర్యంలో గురువారం శాఖ గ్రంథాలయం కొనకొండ్లలో జాతీయ గ్రంథాలయ ముగింపు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. వారోత్సవాల్లో భాగంగా వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేయించారు. గ్రంథాలయ అధికారి గ్రంధాలయాల వలన కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేసిన ఉపాధ్యాయులు, పాఠకులు, విద్యార్థినీ ఇన్వెస్టిగేషన్ గ్రంథాలయ అధికారి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**ఎస్సై జనార్ధన్ నాయుడు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఉరవకొండ ఎస్సై జనార్దన్ నాయుడు సూచించారు. గురువారం ఎస్సై జనార్ధన్ నాయుడు తన సిబ్బందితో కలిసి ప్రభుత్వ కళాశాలలతో పాటు ఉన్నత పాఠశాలలను పరిశీలించారు. బోధన సమయంలో విద్యార్థులతో కలిసి వారికి మారకద్రవ్యాల వలన కలిగే దుష్పరిణామాలను వివరించారు. విధిగా తరగతులకు హాజరై ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన శిక్షణ తరగతులు



**బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీలను క్లీన్ అండ్ గ్రీన్ గా తీర్చిదిద్దాలి అనే అంశంపై రెండు రోజులుగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన శిక్షణ తరగతులు బుధవారం ముగిసినట్లు బొమ్మనహాల్ ఎంపీడీవో విజయభాస్కర్ తెలిపారు. ఒక్కరోజు సర్పంచులకు, కార్యదర్శులకు ప్రభుత్వం నిర్దేశించిన నిర్దేశించిన నిధులతో పనులు చేపట్టాలని శిక్షణలో సూచనలు తెలియజేశారు. రెండవ రోజు మహిళా వివో ఏ సంఘాల లీడర్లకు, మహిళా సంఘాల లీడర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు.

## నీటి సమస్య ఉందని తెలుసుకున్న వెంటనే పరిష్కరించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 12వ వార్డులో నీటి సమస్య ఉందని మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే నీటి సమస్యను పరిష్కరించారు. గంట వ్యవధిలోని ఎమ్మెల్యే సురేంద్రబాబు 12వ వార్డుకు నీటు ట్యాంకర్ ను పంపి ప్రజలకు నీటి సమస్య లేకుండా చేశారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా బిజెపి మహిళా ఉపాధ్యక్షులు అరుణ యాదవ్ మాట్లాడుతూ సమస్యని తీసుకుని వెళ్లిన వెంటనే పరిష్కారం చూపారని ఎమ్మెల్యే సురేంద్రబాబు కి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే 12వ వార్డు టిడిపి వార్డు అధ్యక్షులు నరసింహారాజు వార్డు ప్రజలందరూ నీటి సమస్యను తీర్చినందుకు ఎమ్మెల్యే సురేంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వారసుడు



రాచానపల్లి వంతెన



పునరుద్ధరణ తర్వాత అనంతపురం క్లాక్ టవర్ వద్దనున్న సబ్ జైలు





**ప్రాచీన కట్టడాల సంరక్షణకు విశేష కృషి...**

**భావితరాలకు చారిత్రక సంపద అందించాలన్న తపన..**

**డిస్కవర్ అనంతపురం పేరిట విశేష కార్యక్రమాలు..**

**ప్రపంచ వారసత్వ వారోత్సవాల సందర్భంగా అనంతపురం అనిల్ కుమార్ కృషి పై నేటి దినపత్రిక సూర్య ప్రత్యేక కథనాలు**

వారోత్సవాల సందర్భంగా నేటి దినపత్రిక సూర్య మననం చేస్తూ అనంతపురం అనిల్ కుమార్ 14వ శతాబ్దంలో నిర్మితమైన అత్యంత పురాతన దేవాలయం.. ఆ మాటకొస్తే అనంతలోనే మొట్టమొదటి శివాలయం శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయ కోనేరు పునరుద్ధరణ, 1918-21 మధ్యకాలంలో నాటి ఇంజనీర్ రాఘవన్ నిర్మించిన రాచానపల్లి బ్రిడ్జ్ సంరక్షణ, దాదాపు 130 సంవత్సరాల క్రితం బ్రిటిషర్స్ అనంతపురం క్లాక్ టవర్ సమీపంలో నిర్మించిన సబ్ జైల్ పునరుద్ధరణ, సంరక్షణకు డిస్కవర్ అనిల్ అజరామర కృషి చేశారు. ఈ మూడు ప్రధాన కట్టడాల చరిత్ర, వాటి పరిరక్షణలో అనంతపురం అనిల్ కుమార్ కు ఎదురైన అనుభవాల సారాంశంతో వారసుడు శీర్షికన హెరిటేజ్ కథనాలు పాఠకుల ముందుకు తీసుకొస్తాం.

**వారసత్వ సంపద పరిరక్షణ ద్వారానే మన నాగరికత, సంస్కృతి, సంప్రదాయాలు మనతోపాటు భావితరాలకు అందించేందుకు ఆస్కారం ఉంటుంది. మన పూర్వీకుల జీవన విధానం గురించి భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది. అందుకే భారతదేశంతో పాటు ప్రపంచం లోని వివిధ దేశాలు వారసత్వ సంపదన సంరక్షణ యొక్క ఆవశ్యకతను వివరిస్తూ ప్రపంచ వారసత్వ వారోత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ప్రస్తుతం జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లాలో జరుగుతున్న ఈ వారోత్సవాల సందర్భంగా అనంత ప్రాచీన కట్టడాల సంరక్షణకు నిత్య కృషీవలుడు.. ఆ మాటకొస్తే వారసత్వ సంపద వారసుడుగా పేరుందిన డిస్కవర్ అనంతపురం వ్యవస్థాపకులు అనంతపురం అనిల్ కుమార్ చేసిన కృషిని మననం చేసుకోవాల్సిన సందర్భం ఇది.**

భావితరాలకు చారిత్రక సంపద అందించాలన్న తపనతో సొంత నిధులతో ఆయన విశేష కార్యక్రమాలు చేపట్టారు. డిస్కవర్ అనంత పేరిట చారిత్రక నేపథ్యం ఉన్న కట్టడాలు.. వాటి సంరక్షణకు ప్రభుత్వంతోపాటు పౌరులు సైతం బాధ్యత వహించాలని అనంతపురం అనిల్ కుమార్ అంటున్నారు. 2020 సంవత్సరం నుంచి ఆయన అనంతపురం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో శతాబ్దాల క్రితం నాటి చారిత్రక సంపద సంరక్షణకు విశేష కృషి చేస్తున్నారు. డిస్కవర్ అనంత బృందంతో ప్రాచీన కట్టడాల పరిరక్షణకు అనిల్ కుమార్ పడుతున్న తపనను వారసత్వ



కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయ కోనేరు

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి

# ఘనంగా సందా రాఘవ జన్మదినోత్సవం







▸▸ మొదటి పేజీ తరువాయి

సంబరాలు నిర్వహించారు. జన్మదిన వేడుకలు అభిమానులు, చేనేత కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అంతకు మునుపు చౌడేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

**పలు సేవా కార్యక్రమాలు ఏర్పాటు :** సందా రాఘవ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని. పట్టణములో పెద్ద ఎత్తున వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు. సోదరుడు సందా రవి దగ్గరుండి పర్యవేక్షించారు. పేద వృద్ధులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి వారిలో వెలుగులు నింపారు. అదేవిధంగా ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వందలాదిమంది పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి పేదల ఆకలిని నింపారు. అభిమానులు ఒంగోలు గిత్తలతో ఏర్పాటు చేసిన సాగురాయినితోలి రైతు బంధువుగా నిలిచారు. యువతను ప్రేరేపించడం కోసం ధర్మవరం హైస్కూల్ మైదానం నందు క్రికెట్ పోటీలు నిర్వహించి గెలుపొందిన జట్టుకు కప్ తో పాటు నగదును బహుమతిగా అందజేశారు.

**మీ అభిమానం నాలో మరింత బాధ్యతను పెంచింది..... సందా రాఘవ :** మొదటిసారిగా బాహ్య ప్రపంచంలోకి వచ్చి వందలాది మంది అభిమానుల మధ్య జన్మదిన వేడుకలు నిర్వహించడం అందులో మీరు చూపిన అభిమానం మరింత బాధ్యతను తనలో మరింత పెంచిందని ప్రముఖ చేనేత టిడిపి నాయకులు సందా రాఘవ పేర్కొన్నారు. ఇందులో తన తమ్ముడు సందా రాఘవ తనకు ఇస్తున్న ప్రోత్సాహం తనను ఈ స్థాయికి తీసుకొచ్చిందని గర్వంగా చెబుతున్నానన్నారు. రాజకీయంగా కూటమి ప్రభుత్వం, మిత్రులు, శ్రేయోభిలాషులు చేనేత కార్మికులు తనకు వెన్నంటి నిలవడం ఆనందదాయకంగా ఉందన్నారు.

మొదటిసారిగా వందలాదిమంది అభిమానుల సముక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. భవిష్యత్తులో ఎవరికి ఏ కష్టం వచ్చినా సాధ్యమైనంత మేర ఆదుకోవడానికి శాయశక్తులా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగూర్ హుస్సేన్, కొత్తపేట ఆది, జింకా పురుషోత్తం, సాయి కృష్ణ, పూజారి జనార్ధన్ నర్సి, కొడవండ్లపల్లి హరి, సూరి, పూజారి గంగాధర్, విజయ్, జిలకర శ్రీనివాసులు, బొట్టు కిష్ట, జింకల రాజన్న, పూజ మొబైల్ సాయి, లింగమయ్య, వీరప్ప, చంద్రమౌళి, కార్పెంటర్ లచ్చి, ఓం ప్రకాష్, లెజెండ్ నారాయణస్వామి, కేతా శీన, వంట రమేష్, బీబీ, వహీదా, మున్ని తదితరులు పాల్గొన్నారు.

## కమలమల్లేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

### కార్తీకపౌర్ణమి ముగింపు రోజున కిటకిటలాడిన ఆలయం







కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండల కేంద్రంలోని అతి పురాతనమైన కమల మల్లేశ్వరిస్వామి ఆలయంలో గురువారం ప్రత్యేకపూజ కార్యక్రమాలు అందుకున్నాయి. కార్తీక పౌర్ణమి ముగిసిన శుభసందర్భంగా అనేకమంది భక్తులు స్వామివారి దర్శనానికి వరుసలో వచ్చారు. భక్తులు కొంగుబంగారంగా కొలిచే కమల మల్లేశ్వరిస్వామి ఆలయంలో ఉదయం నుండి కార్తీకపౌర్ణమి ప్రత్యేకపూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం రుద్రాభిషేకం కుంకుమార్చన ఇలాంటి ప్రత్యే పూజలు జరిగాయి. కొంగుబంగారంగా కొలిచే అనేకమంది ప్రజలు పండ్లుపలహారాలు స్వామి వారికి సమర్పించి సుమారు10000 వేలు పైనే దీపాలను వెలిగించి వారి మొక్కుబడులను తీర్చుకున్నారు. రంగురంగు పుష్పాలతో అలంకరించిన శివలింగాన్ని భక్తిశ్రద్ధలతో ప్రజలు పూజించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. వీరభద్రస్వామి, పార్వతిదేవి దేవీ అమ్మవారు విగ్రహాలకు ప్రత్యేక అలంకరణతో పూజలు నిర్వహించారు కార్తీక పౌర్ణమి ముగింపు సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు మిరమిట్లు కొలిపే విద్యుత్ కాంతులతో రంగురంగుల పూలతో ఆలయాన్ని అందంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు ఆధ్వర్యంలో కార్తీక మాసం ముగింపు సందర్భంగా రోజున ఘనంగా నిర్వహించారు.

# జాతీయ రహదారుల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయించండి

## ఎమ్మెల్యే పల్లె సింధూర

**పుట్టపర్తి. మేజర్ న్యూస్: –** శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రానికి అనుసంధానంగా జాతీయ రహదారులను నిర్మాణం చేపట్టాలని, నిర్మాణంలో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయించాలని కేంద్ర జాతీయ రహదారుల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరి ను పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర కోరారు. శ్రీ సత్యసాయి బాబా మహా సమాధి దర్శనం అనంతరం శ్రీనివాస గెస్ట్ హౌస్ లో సత్యసాయి జిల్లాలో జాతీయ రహదారులు,రాష్ట్ర రహదారుల ప్రగతిపై కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ రాష్ట్ర మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, కందుల దుర్గేష్, సవిత, సత్యకుమార్, ఆర్అండ్ బి అధికారులతో సమీక్ష నిర్వహించారు. సత్యసాయి జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న జాతీయ రహదారుల నిర్మాణం తో పాటు నూతన జాతీయ రహదారుల ఏర్పాటుపై పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర , మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యేలు పరిటాల సునీత,ఎంఎస్ రాజు తదితరులు ఆయా నియోజకవర్గాల్లో రహదారుల పరిస్థితి పై కేంద్రమంత్రి నితిన్ గడ్కారీ రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సత్యసాయి జిల్లాలో పెనుగొండ జాతీయ రహదారి 44 నుంచి కొత్తచెరువు ,పుట్టపర్తి , నల్లమాడ, ఓడి చెరువు మహమ్మదా బాద్ క్రాస్ , సిజి ప్రాజెక్టు,కొక్కంటి క్రాస్ వరకు కదిరి టు చెన్నై జాతీయ రహదారికి కలపాలని కేంద్ర మంత్రిని ఎమ్మెల్యే పల్లె సింధూర కోరారు. పుట్టపర్తి నియోజకవర్గంలో నూతన ఆర్అండ్ బి రోడ్లు మరియు పాడైన బీటీ రోడ్లకు వెంటనే



మరమ్మత్తులు చేపట్టే విధంగా నిధులు కేటాయించాలని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గంలో రహదారులు లేని వాటి వివరాలను ఎమ్మెల్యే పల్లె సింధూర మంత్రికి లేఖ సమర్పించారు. పుట్టపర్తి నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు తప్పకుండా అందిస్తామని ఎమ్మెల్యే పల్లె సింధూర కు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తోపాటు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి హామీ ఇచ్చారు.



## కార్యకర్తల సంక్షేమం కోసం పాటుపడే పార్టీ తెలుగుదేశం పార్టీ

**పరిగి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా, పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం, పెదరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త డి.ఎన్. నాగరాజు ఇటీవల ప్రమాదంలో దురదృష్టవశాత్తు మరణించారు. తెలుగుదేశం పార్టీ సభ్యుడిగా ఉన్న నాగరాజు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ నుండి ప్రమాద భీమా నిధిగా రూ.5 లక్షల సాయం మంజూరైంది. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి సవితమ్మ సంబంధిత పత్రాలను వ్యక్తిగతంగా నాగరాజు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండండి , పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం ఎన్టీఆర్ సుజల పథకం శుద్ధ తాగు నీటి కేంద్రం ప్రారంభించారు. మంత్రి సవితమ్మ మాట్లాడుతూ, కార్యకర్తల సంక్షేమం మరియు భద్రతే తెలుగుదేశం పార్టీ ప్రధాన ధ్యేయమని తెలిపారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చొరవతో మంజూరైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి అడివన్న మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి పంచాయితీ కార్యదర్శి అరుణ తహసీల్దార్ హసీనా సుల్తానా కాపు సెట్ల సంజీవరాయప్ప హనుమయ్య లోకేష్ తెలుగు మహిళా బేబీ పి చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్ అందజేత



**హిందూపురం మేజర్ న్యూస్:–** స్థానిక పట్టణం లోని ధన రోడ్లో నివసిస్తున్న ఆదిలక్ష్మమ్మ ప్రమాదంలో ఆకస్మికంగా మరణించింది. ఐదు లక్షల ప్రమాద బీమా చెక్కును వారి కుటుంబ సభ్యులకు మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్ ఆదిలక్ష్మమ్మ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రమాద వశాత్తు మరణించిన విషయం వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కార్యాలయంలో తెలిపిన వెంటనే ఆది లక్ష్మమ్మకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కార్డు ఉండడంవల్ల ప్రమాద బీమా రూ .5 లక్షల చెక్కును నేడు వాళ్లకి అందజేయడం జరిగిందని వారి కుటుంబ సభ్యులు ఆత్మ స్థైర్యంతో నిలబడేందుకు తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా ముందుంటుందని తెలియజేశారు. ఆదిలక్ష్మి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్డు రవాణా అభివృద్ధి డైరెక్టర్ చంద్రమోహన్ యాదవ్, ఐటీడీపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, టిడిపి నాయకులు మూర్తి, నాగేంద్ర వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బాలయ్య కృషి తో పురం అభివృద్ధికి మరో రూ.15 కోట్లు విడుదల



**హిందూపురం మేజర్ న్యూస్:–** స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కృషితో రాష్ట్ర ప్రభుత్వానికి ఒత్తిడి చేసి పుర అభివృద్ధి కోసం మరో రూ .15 కోట్లు విడుదల చేపించారు . ఈ 15 కోట్ల రూపాయలకు నేడు పరిపాల అనుమతులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ డి .ఈ. రమేష్ కుమార్ ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలకృష్ణ ఈ మధ్యనే రూ.92.5 కోట్ల తో పురంలో అభివృద్ధి పనులకు నాంది పలుకారని వెంటనే మరల ఇప్పుడు రూ.15 కోట్లు హిందూపురం మున్సిపాలిటీ అభివృద్ధి పనులు చేయడానికి మంజూరు చేపించారు . అందులో భాగంగా గాంధీ సర్కిల్ నుండి బాలాజీ సర్కిల్ వరకు 40 అడుగుల, డివైడర్స్ మధ్యలో విద్యుత్ స్తంబాలు లైటింగ్, బాలాజీ సర్కిల్ నుండి ధర్మపురం బైపాస్ 40 అడుగుల రోడ్డు, డివైడర్స్ మధ్యలో విద్యుత్ స్తంబాలు లైటింగ్, రైల్వే రోడ్డు లో డివైడర్స్, విద్యుత్ స్తంబాలు లైటింగ్, డి.ఎల్. రోడ్డు విస్తరణ కు ఈ నిధులను వినియోగిస్తామని తెలియజేశారు.

## నేడు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ రాక

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కమ్మవారిపల్లి శ్రీ అభయాంజనేయ స్వామి ప్రత్యేక మాస పూర్తి సందర్భంగా నేడు శుక్రవారం ఉదయం 10 గంటలకు కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ వస్తున్నట్లు టిడిపి మండల కన్వీనర్ రాజశేఖర్ తెలిపారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ గ్రామానికి విచ్చేసి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొంటారని, ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని కన్వీనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## భస్మాలంకరణలో బుగ్గ రామలింగేశ్వరుడు

### ముగిసిన కార్తీక మాసం ఉత్సవాలు



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పట్టణంలోని పెన్నా నది ఒడ్డున వెలసిన శ్రీ బుగ్గ రామలింగేశ్వరస్వామి క్షేత్రంలో కార్తీక మాస ఉత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా గురువారం కార్తీకమాసం చివరి రోజు సందర్భంగా భస్మాభిషేక అలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి భక్తులకు దర్శనమిచ్చారు.



## ఆలయ అభివృద్ధికి విరాళం

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న శ్రీ సీతారాముల ఆలయ నిర్మాణానికి తమవంతు సాయంగా మండల కేంద్రానికి చెందిన సోమే ఆదిలక్ష్మి,గంగాద్రి దంపతులు గురువారం రూ.20,116 విరాళం అందించారు. దాతలను ఆలే కమిటీ సభ్యులు సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చిరిగిన చొక్కా అయినా తొడుక్కో.. ఒక మంచి పుస్తకం కొనుక్కో

**- ముగిసిన 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు**

**- విజేతలకు బహుమతుల ప్రధానం**

**తాడిపత్రి,మేజర్ న్యూస్ :** తాడిపత్రి శాఖా గ్రంథాలయము నందు58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి బి. రవికుమార్ నాయుడు ఆధ్వర్యంలో స్థానిక గ్రంథాలయము నందు ఒక సమావేశం ఏర్పాటు చేయడమైనది . ఈ సమావేశానికి అధ్యక్షులుగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ,రిటైర్డ్ ఏ.జి ఎం. ప్రసాద్ రెడ్డి,ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కార్తీక్, ఉపాధ్యాయులు రామ్మోహన్, మహమ్మద్ రఫీ, మంజునాథ్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చినిగిన చొక్కా అయినా తొడుక్కో – ఒక మంచి పుస్తకం కొనుక్కో అని ఒక మంచి మాట తో పుస్తకం విలువను పుస్తకం ఆవశ్యకతను గురించి తెలిపారు. అలాగే పుస్తక ము ఒక మంచి నేస్తం అని పుస్తకాలను చదివే అలవాటు చిన్నప్పటినుంచే



అలవర్చుకోవాలని తెలిపారు. నేటి చరిత్ర భావితరాలకు అందించే ఒక అద్భుతమైన రూపమే పుస్తకం, అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానమనే జ్యోతిని మనలో వెలిగించి ముందుకు నడిపేసాధనమే పుస్తకమని తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులు అందరూ గ్రంథాలయాన్ని ఉపయోగించుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని వారికి సూచించారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాలలో నిర్వహించిన పోటీలలో విజేతలకు ప్రముఖులచే బహుమతుల ప్రధానం చేయడం జరిగినది. పిల్లలకు బిస్కెట్స్ పంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి బి . రవి కుమార్ నాయుడు , విద్యార్థినీ విద్యార్థు లు ఉపాధ్యాయులు గ్రంథాలయ పాఠకులు ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేత

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయం నందు ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు 58వ గ్రంథాలయ వారోత్సవాలు గ్రంథాలయాధికారి బొజ్జ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం గ్రంథాలయ ఆవరణలో వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఉపాధ్యాయులు గంగరాజు, ఎంపీహెచ్ఏ శ్రీనివాసరెడ్డి, వీఆర్ఏ ఓబులేసు హాజరయ్యారు. వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో ఎంపికైన విద్యార్థులకు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. సమావేశంలో ముఖ్య అతిథులు గ్రంథాలయ ఆవశ్యకత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది ఖాదర్ బాషా, పాఠకులు పాల్గొన్నారు.



# రెండు రాష్ట్రాల మధ్య రహదారులను అనుసంధానం చేయండి

**కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి ఎమ్మెల్యే విజ్ఞప్తి**
**అనంతపురం-ఎగువపల్లి రోడ్డు విస్తరణ గురించి ప్రత్యేకంగా ప్రస్తావన**
**కుటుంబ సభ్యులతో కలిసి బాబా మహాసమాధిని దర్శించుకున్న సునీత**





**రామగిరి మేజర్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ సరిహద్దులోని రహదారిని కర్ణాటకతో అనుసంధానించేలా విస్తరించాలని కేంద్ర రోడ్లు, రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. శ్రీ సత్యసాయి బాబా వారి శతజయంతి ఉత్సవాలలో పాల్గొనేందుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గురువారం పుట్టపర్తి వచ్చారు. ఈనేపథ్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన సహచర ప్రజా ప్రతినిధులతో పాటు ఆయనతో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. అలాగే గత కొన్ని సంవత్సరాలనుంచి సమస్యగా ఉన్న అనంతపురం-ఎగువపల్లి రహదారి గురించి ప్రత్యేకంగా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనంతపురం నుంచి తగరకుంట మీదుగా ఎగువపల్లికి వెళ్లే రోడ్డు తగరకుంట నుంచి ఎగువపల్లి వరకు 20కిలోమీటర్ల రోడ్డును ఐ.ఎస్.సి పథకం క్రింద డబుల్ లైన్ గా విస్తరించాలన్నారు. ఇందుకోసం 35కోట్ల రూపాయలు నిధులు అవసరమవుతాయని.. వాటిని మంజూరు చేయాలని కోరారు. ఈ రహదారి విస్తరణ వలన ఇటు ఏపీ, అటు కర్ణాటక ప్రాంతాల్ని అనుసంధానం చేసినట్టు అవుతుందన్నారు. దీనిపై కేంద్ర మంత్రికి వినతి పత్రం ఇవ్వగా.. ఆయన సానుకూలంగా స్పందించారు. అధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత తన కుటుంబసభ్యులతో కలిసి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. సాయి కుల్వంత్ మందిరంలోని మహా సమాధి చెంత నిర్వహించిన కార్యక్రమాలలో వారు పాల్గొన్నారు. తమ కుటుంబ సభ్యులకు బాబా అంటే ఎంతో ఇష్టమైన దైవంగా కొలుస్తున్నారన్నారు. ఆ మహానీయుని శత జయంతి వేడుకల్లో మహాసమాధిని దర్శించుకోవడం చాలా అనందంగా ఉందన్నారు.

# పట్టణాభివృద్ధి కోసం ఎమ్మెల్యే సొంత నిధులు

**- 2.5 కోట్ల వ్యయంతో రోడ్డు,మురుగునీటి కాలువ నిర్మాణం**



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా గాంధీ కట్ట వద్ద మురుగునీరు ప్రవహిస్తున్న పెద్ద కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాభివృద్ధిలో భాగంగా గాంధీ కట్ట దగ్గర ఉన్న పెద్ద కాలువకు మరమ్మత్తులు చేయించడం జరుగుతుందన్నారు. కాలువ అపరిశుభ్రత, మురుగునీటి దుర్వాసన లేకుండా మూత వేసిన నిర్మాణం చేయించడం జరుగుతుందన్నారు. అలాగే కాలువ నిర్మాణం తో పాటు గాంధీ కట్ట నుంచి నంద్యాల రోడ్డు వరకు 8మీటర్ల విస్తీర్ణంతో రోడ్డు వేస్తున్నట్లు తెలిపారు. ఈ రోడ్డు వేయడం వల్ల ప్రజలకు ప్రయాణం దూరం తగ్గి చాలా వరకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అయితే రోడ్డు నిర్మాణం అనంతరం అతిపెద్ద వాహనాల కు అనుమతి ఉండదని,చిన్న వాహనాలు మాత్రమే అనుమతించబడుతుందని తెలిపారు. అయితే ప్రస్తుతం మున్సిపాలిటీలో నిధుల కొరత ఉంది అన్నారు. ఈ అభివృద్ధి పనులు సొంత నిధులు, కొంత దాతల సహకారంతో డిసెంబర్ 1 నుండి మొదలు పెడుతున్నట్లు తెలిపారు. అలాగే కాలువ మరమ్మతులు చేయు సమయంలో కౌన్సిలర్లు సూచించిన మేరకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



**గుమ్మగట్ట ,మేజర్ న్యూస్ :** రాయదుర్గం పట్టణానికి చెందిన నాయకుల మహేష్ (22) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బుధవారం రాత్రి గుమ్మగట్ట మండలం శిరిగేదొడ్డి నుంచి మరో ఇద్దరు యువకులతో బైక్ రాయదుర్గంకి వస్తుండగా, మొలకల్మూర్ రోడ్డు ఏరియా సమీపంలో ఎదురుగా వస్తున్న అంబోతును బలంగా ఢీకొట్టడంతో దాన్ని గమనించిన కొందరు వ్యక్తులు. వెంటనే అతడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతి వ్యక్తి దైవ భక్తిని పెంపొందించుకోవాలి

**- శ్రీ సాయినాథ్ ట్రస్ట్ బృందం నిర్వాహకులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతి వ్యక్తి దైవభక్తిని పెంపొందించుకోవాలని శ్రీ సాయినాథ ట్రస్ట్ బృందం నిర్వాహకులు మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గణేష్ విగ్రహానికి శత వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అభివృద్ధి కమిటీ బండి వేణుగోపాల్, శ్రీ సాయినాథ్ ట్రస్ట్ బృందం మల్లికార్జున మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే దైవభక్తిని పెంపొందించుకున్నప్పుడు మంచి నడిబడక, మంచి మార్గంతో పాటు మంచి చదువు లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వనిత వాణి అధ్యాపకులు వనిత, సునీత, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## ముగిసిన జాతీయ హస్వ దృష్టి వారోత్సవాలు

**- రిటైర్డ్ జిల్లా కంటి వైద్యాధికారి సంకారపు నరసింహులు.**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎస్బిఐ కాలనీ మధు కంటి వైద్యశాలలో ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు జాతీయ హస్వదృష్టి వారోత్సవాలను వారు ఘనంగా జరుపుకున్నారు. ముగింపు రోజు సందర్భంగా పలు విషయాలను ప్రజలకు వారు తెలియజేశారు. అనంతరం దాదాపు ప్రతిరోజు పదిమందికి పైగా కంటి వైద్య చికిత్సలను అందించి, ఉచితంగా మందులను కూడా పంపిణీ చేశారు. నాటు మందు, ఆర్ఎంపీ డాక్టర్ల వద్దకు వెళ్ళరాదని తెలిపారు. దృష్టిలోపం ఉన్నవారు తప్పనిసరిగా కంటి డాక్టర్ వద్ద వైద్య చికిత్సలను పొంది కంటి అద్దములను తప్పనిసరిగా వాడాలని తెలిపారు. పాఠశాల లోని ఉపాధ్యాయులు కూడా తమ విద్యార్థులకు కంటిచూపు సమస్య ఉన్నచో వెంటనే తల్లిదండ్రులకు తెలియజేశాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. దాదాపు 20 సంవత్సరాలు తర్వాత దృష్టిలోపము స్థిరపడుతుందని తెలిపారు. కావున తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, విద్యార్థులు కంటిపట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని తెలిపారు.

# ముగిసిన కార్తీక మాస పూజలు

**- చివరి రోజు భక్తులతో పోటెత్తిన శివాలయాలు**
**- కాశీ విశ్వనాథ స్వామి దేవాలయంలో భారీ ఎత్తున పూజలు**
**- పండితుడు బ్రహ్మశ్రీ కైపా ద్వారకానాథ్ శర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు**



**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్:** కార్తీక మాసం దృష్ట్యా నెల రోజులుగా ఎంతో నియమ నిబంధనలతో భక్తి పరవశంతో మునిగి తేలారు. గురువారం కార్తీక మాసం చివరి రోజు కావడంతో శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. ప్రధానంగా అది పురాతన దేవాలయంగా పేరుగాంచిన కాశీ విశ్వనాథ స్వామి దేవాలయం భక్తులకు కిరిసిపోయింది. వందలాదిమంది భక్తాదులు ప్రధానంగా మహిళా భక్తులు విశేషంగా తరలివచ్చారు. దేవాలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు పండిట్ బ్రహ్మశ్రీ కైపా ద్వారకానాథ శర్మ, పూజారులు దేవరకొండ కిషోర్ శాస్త్రి, రవి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు. గురువారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు ఈ పూజలు యథా తథంగా కొనసాగించారు. ఆయా దేవాలయాలు శివనామస్మరణతో మారు మ్రోగాయి. హరిహర మహాదేవ శంభో శంకర భక్తులు శివుని నామస్మరణ కోరారు. అనంతరం శివుని సన్నిధికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## పక్కాఇంటి కోసం దరఖాస్తు చేసుకోండి

**- ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఇల్లు లేని నిరుపేదలు ఈ నెల 30వ తేదీలోగా ధరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహంలో గురువారం ఆయన రెవెన్యూ. హౌసింగ్ అధికారులతో విడివిడిగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2029 నాటికి ప్రతి పేద కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నది రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పమని ఆయన వెల్లడించారు. అందుకు అణుగుణంగా యంత్రాంగాన్ని సమాయత్తం చేస్తున్నట్లు తెలిపారు. రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా 7,518 మంది ఇంటికోసం ధరఖాస్తులు చేసుకున్నారని వివరించారు. అందులో ఇంటి స్థలాలు కలలిగిన వారు 4,799 మంది కాగా, ఇంటిస్థలాలు లేనివారు 2,749 మంది ఉన్నట్లు తెలిపారు. ఇంటి పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాల్సిన వారందరితో కలిపి 3వేల మందికి డిసెంబర్లో పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వబోతున్నట్లు పేర్కొన్నారు. కావున సొంత ఇల్లు అవసరమైన వారందరూ ఈ నెలాఖరులోగా సంబంధిత గ్రామ సచివాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

## గ్రంథాలయం విజ్ఞానం నిల్వ ఉన్న దేవాలయం



**రొద్దం, మేజర్ న్యూస్ :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం గ్రంథాలయ అధికారి నాగరాజు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీనారాయణమ్మ, నాగలక్ష్మి, ఉపాధ్యాయులు రామాంజనేయులు, నాగరాజు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గ్రంథాలయం విజ్ఞానం నిల్వ ఉన్న దేవాలయం అని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదివి మంచి విజ్ఞానాన్ని సమకూర్చుకోవాలన్నారు. స్వర్గీయ రాష్ట్రపతి అబ్దుల్ కలాం స్మరించుకొని భారతదేశానికి సేవ చేసిన ఎందరో మహానుభావులను ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా చదువుకుని దేశానికి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## అనుమతులు లేని.. ఎరువులు, క్రిమిసంహారక మందులు విక్రయిస్తే చర్యలు - ఏడిఏ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనుమతులు లేని... ఎరువులు, క్రిమిసంహారక మందులను.. రైతులకు విక్రయిస్తే.. అ ఫర్టిలైజర్స్ షాపులపై కఠిన చర్యలు తీసుకుంటామని గుత్తి ఏడిఏ వెంకట రాముడు తెలిపారు. అనంతపురం డివిజన్ .. తనిఖీ అధికారిగా నియమితులైన ఏడిఏ వెంకటరాముడు.. గురువారం నగరంలో పలు ఫర్టిలైజర్స్ దుకాణాలను.. అనంతపురం ఏవో వెంకట్ కుమార్ తో కలిసి తనిఖీలు చేశారు. తొలుత రుద్రంపేటలోని న్యూ శ్రీనివాస ఫర్టిలైజర్స్ దుకాణంలో ఏడిఏ, ఏవోలు తనిఖీలు చేసి.. రాయల్ ఆగ్రో లైఫ్ సైన్స్ కంపెనీకి చెందిన రూ 97,272 విలువ చేసే హై - జింక్ 1.2 మెట్రిక్ టన్నులను సీజ్ చేశారు. అనంతరం గుత్తి రోడ్డు లోని ఉమా గోడౌన్ లో ఉన్న ఫార్మ మాట్రిస్ కంపెనీలో రూ.2,08,000 విలువచేసే 200 లీటర్ల ఫోర్ యస్ ఎరువుకు ఫారం ఓలు లైసెన్ లు లేకపోవడంతో సీజ్ చేసినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు.

# సత్య సాయి మార్గం.. సేవ మార్గం

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** భగవాన్ శ్రీసత్య సాయి బాబా ప్రపంచానికి సేవా మార్గాన్ని నేర్పిన వ్యక్తి అని, ఆకలితో ఉన్న వ్యక్తికి తొలుత అన్నం పెట్టాలి గాని ఆధ్యాత్మికత బోధించరాదని బోధించరాదని శ్రీ సత్యసాయి అన్నారని, సాయికుల్వంత హాల్లో జరిగిన సభలో భారత దేశ రహదారులు %ఊ% రవాణా శాఖకు మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా బోధనల ప్రభావంతో తన హృదయాన్ని తాకిన అనుభూతులను పంచుకున్నారు. ముందుగా శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ ఆర్ జె రత్నాకర్ ,కేంద్ర మంత్రికి సాదర స్వాగతం పలికారు. రాష్ట్ర మంత్రివర్యులు కందుల దుర్గేష్ కూడా స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వేలాది మంది భక్తులనుద్దేశించి మాట్లాడుతూ.. తాను ఎవరినీ బోధించటానికి రాలేదని, ఇక్కడి భక్తి, విలువలు, సేవా భావాన్ని చూసి ఇంకా ఎక్కువ మంచి పని చేయడానికి ప్రేరణ పొందటానికే వచ్చానని నితిన్ గడ్కరి వినమ్రంగా తెలిపారు. ముఖ్యంగా ప్రస్తావిస్తూ, తాను ఇంజనీరు కానీ సాంకేతిక నిపుణుడు కానే కాదని, మంచి విద్య, సత్సంగతి, సత్ప్రవర్తన ఇవే ఒక మనిషిని ఉత్తముడిగా తీర్చిదిద్దే మహత్తర గుణాలు అని అన్నారు. జీవితంలో శాంతి ఎంతో ముఖ్యమని, శాంతి ఉన్నచోట సమస్యలు సహజంగానే పరిష్కారాలు పొందుతాయని చెప్పారు. మనకు అవసరమైన దానికంటే ఎక్కువదే భగవంతుడు ప్రసాదించాడని, వర్తమానంలో జీవిస్తే ఆనందం లభిస్తుందని, భవిష్యత్తుపై ఆందోళన



పెంచుకుంటే అసాంతి పెరుగుతుందని గుర్తుచేశారు. ఒక ప్రముఖ వ్యక్తి మాటలను స్మరించుకుంటూ, "ఆకలితో ఉన్న వ్యక్తికి ఆధ్యాత్మికతను బోధించకండి. ముందుగా సేవ చేయండి," అని చెప్పారు. మంచి ఆలోచనలు అన్నింటినీ మార్చగలవని, విజ్ఞానాన్ని సాంకేతికత, ఆవిష్కరణల ద్వారా సంపదగా మార్చగలిగితేనే పేదరికాన్ని నిర్మూలించవచ్చని వివరించారు. చివరగా, భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జీవితం, ఆయన బోధించిన విలువలు మానవాళిని నెరవెంట నడిపిస్తూ, మంచి పనులు చేయడానికి నిరంతరం ప్రేరణనిస్తూనే ఉంటాయని తెలిపారు.



## నూతన అధికారులకు సన్మానం

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండలానికి నూతనంగా విచ్చేసిన ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి, ఈవోఆర్డీ బాబులను గురువారం భాజపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆపై అధికా రు లను నాయకులు దృశ్యాలువలు కప్పి, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలో పలు ప్రజా సమస్యలపై చర్చించి నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో కన్వీనర్ వేమ నారాయణ, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ రఘునాథ్ రెడ్డి, మాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు వై రఘునాథ్ రెడ్డి, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు కేసీ వెంకటనారాయణ, కార్యవర్గ సభ్యులు వెంకట రమణ, మండల ఉపాధ్యక్షులు వేమయ్య, రెడ్డెప్ప, మండల కార్యవర్గ సభ్యులు లోకు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలు



జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్

**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శత జయంతి వేడుకలు విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు శ్రీసత్య సాయి జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ తెలిపారు. ఈ వేడుకలు ప్రారంభమైనప్పటినుండి ఇప్పటి వరకు పుట్టపర్తిలో అత్యంత అద్భుతంగా జరుగుతున్నాయి. టైటిల్ సర్టిఫికెట్ ఆయన గురువారం ఒక ప్రకటనలో వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో... ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పుట్టపర్తి లో ఈ శతజయంతి వేడుకలు చారిత్రాత్మకంగా నిర్వహించేందుకు, భక్తులు ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కోకుండా అన్ని విభాగాల సమన్వయంతో ఉత్సవాలను అద్వితీయంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. భగవాన్ శతజయంతి ప్రధాన కార్యక్రమానికి భారత ప్రధాని నరేంద్ర మోదీతో పాటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర పౌర విమానాశ్రయ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి గడ్కరీ, రాష్ట్ర విద్యా,ఐటి శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర రెవెన్యూ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర ఆర్థిక శాఖ మాత్యులు పయ్యావుల కేశవ్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర బీసీ చేనేత శాఖ మంత్రి సవి తమ్మ, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక శాఖ మాత్యులు కందుల దుర్గేష్, ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు సచిన్ టెండూల్కర్, ప్రముఖ సినీ నటి ఐశ్వర్యరాయ్ బచ్చన్,అనగాని సత్య ప్రసాద్, ఎన్హెచ్ ఆర్ సి అధ్యక్షుడు రామ సుబ్రహ్మణ్యన్, మాజీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్ .వి .రమణ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారన్నారు. అలాగే ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు కూడా శ్రీ సత్య సాయిబాబా శత జయంతి వేడుకలలో పాల్గొనడం జరిగిందన్నారు. ఇప్పటివరకు పుట్టపర్తి పుణ్య క్షేత్రానికి 4,24,153 మంది భక్తులు విచ్చేశారు. ఇందులో చాలా మంది సాయి 100 యాప్ ద్వారా తమ సందర్శన వివరాలు నమోదు చేసుకున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా భక్తుల సౌకర్యార్థం పలు రైల్వే స్టేషన్ నుంచి పుట్టపర్తికి 261 ప్రత్యేక బస్సులను ఉచితంగా నడపగా, ఇప్పటి వరకు 14272 మంది యాత్రికులు వివిధ ప్రాంతాల నుంచి రవాణా సేవలు వినియోగించుకున్నారని తెలిపారు. అదనంగా 4606 మంది యాత్రికులు ఉచిత షటిల్ బస్సు సర్వీసుల ద్వారా పుట్టపర్తికి చేరుకున్నారని వివరించారు. ప్రముఖుల పర్యటనల సందర్భంగా 230 మంది వివిఐపిలకు వాహనాలు ఏర్పాటు చేసి వాళ్ళను సందర్శించడానికి అన్ని రకాల సందర్శన చర్యలు పూర్తి చేశామన్నారు. అలాగే మినీ బస్సుల ద్వారా ప్రముఖులు తదితరులు బాబా వేడుకల్లో పాల్గొనడం జరిగిందన్నారు. యాత్రికుల సౌకర్యార్థం తాత్కాలిక బస ఏర్పాట్ల భాగంగా వెస్ట్ గేటు, ఎనుముల పల్లి, ప్రశాంతి నిల యంలో 1,92,151 మందికి బస ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాలలో 25 దాకా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వైద్య ఆరోగ్య సిబ్బంది ద్వారా వైద్య సేవలు అందించడం జరిగిందని, ఇప్పటివరకు 8011 మంది ఉచిత ఆరోగ్య శిబిరాల వల్ల వివిధ సేవలను వినియోగించుకోవడం జరిగిందన్నారు. వాహనాల పార్కింగ్ కోసం కర్ణాటక నాగేపల్లి, శిల్పారామం, సాయి నగర్ క్రికెట్ గ్రౌండ్, అమూల్య లేఅవుట్, పరేడ్ గ్రౌండ్, ఆనంద్ విలేజ్, సందీప్ బేల్యూ, చెరుకూరి గ్రౌండ్, బుక్కపట్నం రోడ్డు, కమ్మవారి పల్లి తదితర పది ప్రదేశాలు ప్రత్యేకంగా సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రతిరోజు 95 మంది మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల ద్వారా వివిధ ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులను చేపట్టడం జరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు. తాగునీటి సరఫరాకు సంబంధించి నీటి ట్యాంకర్ల ద్వారా 42 కేంద్రాలలో నీటి సరఫరా, పురుషులకు 150 టాయిలెట్లు అలాగే మహిళలకు 150 దాకా తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్ప టి వరకు 356683 మంది భక్తులకు ఉచితంగా అన్నదానం అందించినట్లు పేర్కొన్నారు. అదే విధంగా పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో 5500 మంది పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అత్యవసర సమయాల్లో సేవలందించే విధంగా 18 దాకా గుర్తించిన ప్రదేశాలలో అగ్నిమాపక సేవల నిమిత్తం వాహనాలను ఏర్పాటు చేసి సిబ్బంది ద్వారా సేవలను అందించడం జరుగుతుందన్నారు. అత్య వసర వైద్య సేవల కోసం 25 సపోర్ట్ 108 అంబులెన్స్ వాహనా లను సిద్ధం చేసినట్లు తెలిపారు.అదనంగా రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పిహెచ్సీలు) వంటి 13 ప్రదేశాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, అక్కడ అవసరమైన ఔషధాలు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారని కలెక్టర్ పేర్కొన్నారు.ఇప్పటివరకు కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా వివిధ సమస్యలపై స్పందించి సమస్యల పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకొని 40 దాకా సమస్యలను పరిష్కరించడంతో పాటు సాయి 100 యాప్ ద్వారా 23 ఫిర్యాదులను స్వీకరించి వాటిపై తక్షణ పరిష్కార చర్యలు తీసుకొని పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అలాగే శిల్పారామం వద్ద సెర్ప్ ద్వారా హస్తకళల శిబిరాలు , ప్రతిరోజు సాయంత్రం సమయంలో శిల్పారామం వద్ద వివిధ సాంస్కృత కార్యక్రమాలు, చిత్రావతి నదీలో తెప్పోత్సవం, చిత్రావతి తీరాన లేజర్ షో ద్వారా సందర్శకులు ఆకట్టుకునే విధంగా ప్రదర్శనలను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.



## తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలి.. తహసిల్దార్

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాల సమీపాన ఉన్న లేఔట్ లో అహుడ అనుమతి తప్పనిసరిని స్థానిక తాసిల్దార్ దేవేందర్ నాయక్ తెలిపారు. తాసిల్దార్ కార్యాలయం సమీపంలో అనుమతులు లేకుండా లేఅవుట్లు వేస్తున్నారని అలా అనుమతి లేనిదే ప్లాట్లు కొనకూడదని భవనాలు నిర్మించరాదని తెలిపారు. లేఅవుట్లపై శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.అనుమతులు లేని నిర్మించిన భవనాలకు నీటి కుళాయిలు, విద్యుత్ సరఫరా, డ్రైనేజీ, ఇతర సౌకర్యాలకు అనర్హులని తెలిపారు. అలా అనుమతులు తీసుకోకుండా లేఅవుట్లు వేస్తే చట్టపర మైన చర్యలు తీసుకుంటామని సూచించారు. గురువారం లేఅవుట్లను మండల అధికారులు పరిశీ లించి పనులను అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పార్థసారథి ,ఈఓఆర్డి మాధవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్, విఆర్వోనాగరాణి, రఘు, సర్వేయర్ మానస తదితరులు పాల్గొన్నారు.

### ఆటో.. ద్విచక్ర వాహనం ఢీ..

## ఇద్దరి పరిస్థితి విషమం



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొండకిందతాండ సమీపంలో మామిడి తోటలో వ్యవసాయ పనులు చేయడానికి నల్లమాడ చెరువువాండ్లపల్లి, గోపేపల్లి గ్రామాలకు చెందిన కూలీలు వ్యవసాయ పనులు వెళ్లారు. సాయంత్రం పనులు ముగించుకొని తిరుగు ప్రయాణంలో కొండకిందతండా గ్రామానికి చెందిన శ్రీనివాస్ నాయక్ ద్విచక్ర వాహనంలో ఆయన పిల్లలను స్కూల్ నుంచి తీసుకువస్తుండగా ఆటోను టు వీలర్ ఢీకొన్నట్లు తెలిసింది. ప్రమాదం లో గాయపడిన వారందరినీ 108 వాహనంలో నల్లమాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్సలు నిర్వహించారు. కొంత మందిని మెరుగైన వైద్యం కదిరి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించినట్లు సమాచారం గా ఉంది. గాయపడిన వారిలో లక్ష్మీదేవి, అంజినమ్మ, సునీత, చెరువువాండ్లపల్లి గ్రామానికి చెందిన వారు యశోదమ్మ, నాగరత్నమ్మ, తదితరులు గోపేపల్లి గ్రామానికి చెందిన వారుగా ఉన్నారు. కొండకింద తాండ గ్రామానికి చెందిన తాండ శ్రీనివాసులునాయక్ అతని పిల్లలు, లక్ష్మీదేవి, నాగరత్నములను. మెరుగైన వైద్యం కోసం కదిరి, అనంతపూర్ కు తరలించినట్లు సమాచారంగా ఉంది. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# డిఎంఈ సీరియస్

**ఆసుపత్రిలో వ్యవహారంపై ఆగ్రహం**
**అధికారుల తీరుపై మండిపడిన డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్**
**పద్ధతిని మార్చుకోమని హితవు**
**మీరు చేసే తప్పిదాలకు శిక్ష నేను అనుభవించాల అంటూ ప్రశ్నలు**













**అనంతపురం, మేజర్ న్యూస్,** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిర్లక్ష్యం నిలువద్దం గా మారిన నేపథ్యంలో అధికారుల తీరుపై రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ రఘునందన్ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వర్గాలపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రధానంగా రోగులకు అందించాల్సిన వసతులు సేవలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరుపై మండిపడ్డారు. తరచూ వార్తా కథనాలు వస్తున్న నేపథ్యంలో తమ తీరును మార్చుకోకపోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా ఈ హాస్పిటల్స్ కు సంబంధించి ఎప్పటికప్పుడు నివేదికలను సమర్పించాలని ఆదేశాలు జారీ చేస్తున్న ఏమాత్రం లెక్కచేయకుండా ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగంపై ఆయన తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. నివేదికలు సమర్పించడంలోనూ నిర్లక్ష్యం చేయడం ఏమిటని వారిని ప్రశ్నించారు. కథనాలు ప్రచురిస్తున్న వాటిపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించి పద్ధతిని మార్చుకోవాలని సూచనలు చేస్తున్న ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారంటూ మండిపడ్డారు. రాష్ట్ర హెల్త్ సెక్రటరీ రాష్ట్ర హెల్త్ మినిస్టర్ నిర్వహిస్తున్న సమావేశాలలో వారు తమపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారని మీరు చేసే తప్పిదాల కారణంగా వాటి ఫలితాలు నేను అనుభవించాల అంటూ వారిని ప్రశ్నించారు. ఆసుపత్రుల తీరు 19% 20% మాత్రమే ఉంటుందని దీనివల్ల తీవ్ర నష్టం జరుగుతోందని ఇది సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరుగుతున్న నిర్లక్ష్య వ్యవహారంపై ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ ఎప్పటికప్పుడు పద్ధతులను మార్చుకోవాలని హితవు పలికారు. ఆసుపత్రి పరిధిలో అడ్మినిస్ట్రేటర్లు ఉన్న నేపథ్యంలో ఆసుపత్రి పర్యవేక్షణను పకడ్బందీగా నిర్వహించాలని వారికి సూచనలు చేశారు. ప్రతి సోమవారం చీఫ్ సెక్రటరీ హెల్త్ సెక్రటరీ డిఎంఈ తో పాటుగా ఉన్నత అధికారి అయిన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ లతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. తప్పనిసరిగా సమావేశానికి హాజరు కావాలని వాటికి సంబంధించిన నివేదికలు సమర్పించాలన్నారు.

# వైసీపీ పాలనలో రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేశారు..

**కూటమి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అమలు చేస్తుంది.**
**బాలయ్య పై వైసిపి నాయకులు అవాకులు చవాకులు పేలితే దబిడి దిబిడే**
**- తెలుగు మహిళలు వెల్లడి.**



**హిందూపురం మేజర్ న్యూస్:** – గత వైసిపి ప్రభుత్వం లో మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి రాజారెడ్డి రాజ్యాంగం తో రాష్ట్రాన్ని పరిపాలించారు అని అదే కూటమి ప్రభుత్వం సి ఎం నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం తోనే రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారని రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ టి రామాంజనమ్మ ,రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీదేవి పేర్కొన్నారు.ఈ సందర్భంగా హిందూ పురం పట్టణం లో గల ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ క్యాంప్ కార్యాలయం వద్ద టిడిపి మహిళల విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వై సిపి పై మండి పడ్డారు. బాలయ్య పై వైసీపీ నాయకులు ఆవాకులు చవాకులు పేలిస్తే దబిడి దిబిడే నని హెచ్చరించారు.గత వైసిపి ప్రభుత్వంలో హిందూపురం నియోజకవర్గం అభివృద్ధి ఏమాత్రం చేయకుండా కబ్జాలు, ఇసుక, మట్టి దందా, లిక్కర్ దందాలు చేసి వై సిపి నాయకులు జేబులు నింపుకున్నారని ఆరోపించారు. అదే కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకారంతో నియోజకవర్గం అభివృద్ధి దిశ లో ముందుకెళుతుందన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు లేనిపోని అబండాలు వేస్తున్నారని విమర్శించారు. బాలకృష్ణ ఓ ప్రక్క సీని రంగం మరో ప్రక్క రాజకీయ రంగంలో ఉంటూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారు. ఎమ్మెల్యే ఎక్కడున్నా హిందూపురం అభివృద్ధి పైనే దృష్టి సారిస్తుంటాడని ఈ విషయం వైసిపి నాయకులు గుర్తు పెట్టుకోవాలని సూచించారు. బాలయ్య కి హిందూపురం లోనే ఓటర్ లిస్ట్ ఉందని ఆయన పక్కా లోకల్, నాన్ లోకల్ కాదు. వైసిపి ఇంచార్జ్ దీపిక మాట్లాడటానికి తెలుగు కూడా సరిగా రాదు ఆమె నాన్ లోకల్ అని ఎద్దేవ చేశారు.బాలకృష్ణ పై అసభ్య పద జలాలతో దూషించడంతో మా నాయకులు వైసిపి కార్యాలయానికి అడగడానికి వెళ్లారు, టిడిపి నాయకులు వై సిపి కార్యాలయం పై దాడి చేసినట్లు ప్రచారాలు చేస్తున్నారని అదంతా అవాస్తవమని టిడిపి మహిళలు ఖండించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీదేవి, అసెంబ్లీ అధ్యక్షురాలు విజయలక్ష్మి, సింగల్ విండో అధ్యక్షురాలు చెన్నమ్మ, చిలమత్తూరు మండలం మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, సీనియర్ తెలుగుదేశం నాయకురాలు మాలక్క, గీత ,భారతి, తదితర తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# టూరిజంను సర్క్యూట్ గా ఏర్పాటు చేస్తాం : టూరిజం మంత్రి కందుల దుర్గేష్

**స్వాగతం పలికిన జనసేన**
**నాయకులు ఉమేష్, లోకేష్**





**లేపాక్షి మేజర్ న్యూస్** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టూరిజం స్పాట్లను ఒక సర్క్యూట్ గా ఏర్పాటు చేస్తామని టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు , ఆయన లేపాక్షి ఆలయాన్ని గురువారం సాయంత్రం సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా లేపాక్షిలో నాయకులు హిందూపురం నియోజకవర్గ ఇన్చార్జ్ ఉమేష్ , జనసేన సీనియర్ నాయకుడు లోకేష్ లు స్వాగతం పలికారు ఆ తర్వాత ఆయన గెస్ట్ హౌస్ లో కొద్దిసేపు నాయకులతో ముచ్చటించారు, ఆ తర్వాత లేపాక్షి ఆలయాన్ని సందర్శించడానికి రావడం జరిగింది ఈ సందర్భంగా వేద పండితులు శ్రీనివాసులు, లక్ష్మీ నరసింహ శర్మ లు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అదేవిధంగా ఆలయ గైడ్ విరూపన్న ఆధ్వర్యంలో ఆలయ విశిష్టతను తెలియజేశారు వేలాడే స్తంభం విరూపన్నరక్తచాయలు, అద్దంతంగా ఆగిన కళ్యాణమండపం , ఏడు శిరస్సుల నాగేంద్రుడు , సీతాదేవి పాదం తదితర వాటిని చూసి ఆయన తన్మయిత్వం చెందారు ఆ తర్వాత వీరభద్ర స్వామి, దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు ఆ తర్వాత ఆలయ ఈవో నరసింహమూర్తి, తహసిల్దార్ సౌజన్య లక్ష్మి ఆలయ మర్యాదలతో సత్కరించడం జరిగింది,ఆ తర్వాత ఆయన మీడియాతో మాట్లా మాట్లాడారు లేపాక్షి ఆలయం ఎంత అద్భుతంగా ఉందని పేర్కొన్నారు , కొంతమంది విలేకరుల అడిగిన ప్రశ్నలకు ఆయన మాట్లాడుతూ గవర్నమెంట్, ప్రైవేట్ పార్ట్నర్ షిప్ గా ఆలయాలన్నీ ఒక సర్క్యూట్ గా ఏర్పడి ప్రజలకు మరింత సేవలందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు, అదేవిధంగా లేపాక్షి ఉత్సవాలు గత ప్రభుత్వం నిర్వహించలేదని ఈ ప్రభుత్వం ఒక్కొక్కటిగా ప్రజలకు అన్ని సౌకర్యాలు అందిస్తున్నామని ఉత్సవాలు నిర్వహణ కూడా చర్యలు తీసుకుంటామన్నారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో టూరిజం ద్వారానే 17వేల కోట్ల రూపాయలను పెట్టుబడులను ఆకర్షించామని తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు బాలాజీ నాయకులు పవన్, డిప్యూటీ తాహసిల్దార్ కుమార్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రమీల, వీఆర్వో రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# పర్యావరణాన్ని కాపాడుకుందాం

**బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో**
**ఖచ్చితమైన నిబంధనలు పాటించాలి..**
**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్.**



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్..** బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో ఖచ్చితమైన నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కాలుష్య నియంత్రణ చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్ లు, క్లినిక్లు మరియు డయాగ్నస్టిక్ సెంటర్లు బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ( APPCB ) జారీ చేసిన నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆసుపత్రులు బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో చట్టపరమైన నిబంధనలను ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. . ఆసుపత్రులలో కాలం చెల్లిన మందులను సక్రమంగా ధ్వంసం చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. అటువంటి మందులను సాధారణ చెత్తతో కలిపి పార బోసినట్లయితే పర్యావరణానికి, ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పు కలుగుతుందని హెచ్చరించారు. అలాగే ఆసుపత్రుల చెత్తను సరైన విధంగా వేరు చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. రెడ్, యెల్లో, బ్లూ, వైట్ రంగుల బయో కోడింగ్ బ్యాగులు ఉపయోగించి బయోమెడికల్ వ్యర్థాలను వేర్వేరు సంచుల్లో వేరు చేయాలని సూచించారు. అదేవిధంగా, ప్రతి ఆసుపత్రి, క్లినిక్, ల్యాబ్ తమ వద్ద ఉత్పత్తి అయ్యే బయోమెడికల్ వ్యర్థాల వివరాలను Biomedical Waste Management App లో ప్రతిరోజూ డేటా ఎంట్రీ చేయడం తప్పనిసరి తెలిపారు. డేటా ఎంట్రీ చేయని సంస్థలపై కాలుష్య నియంత్రణ మండలి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ “జీవవైద్య వ్యర్థ పదార్థాల నుంచి పర్యావరణాన్ని కాపాడుకుందాం” అనే గోడపత్రికను ఆవిష్కరించారు.

# ఈ పూజారి వద్దు..సరిగా పూజలు చేసే పూజారి కావాలి..!



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని చెరువు కట్టపైన వెలసిన శ్రీ దుర్గా ఆంజనేయ స్వామి దేవస్థానంలో పూజలు చేస్తున్న పూజారి మాకొద్దు అంటూ మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమం ఎదుట ఫ్లకార్డులు పట్టుకుని గ్రామస్తులు ఆందోళన కార్యక్రమం చేపట్టారు.సేవ్ దుర్గాంజనేయ స్వామి దేవాలయం జైశ్రీరామ్ ,జైహనుమాన్ ,జై దుర్గామాతా అంటూ నిరసన తెలియజేశారు.ఆందోళన కార్యక్రమం వద్దకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ వచ్చి వారి వద్ద నుండి వినతిపత్రం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ శ్రీ దుర్గా ఆంజనేయ స్వామి కొండపైన పూజారి సరైన పద్ధతిలో పూజలు చేయడం లేదని ఇదేం పద్ధతిని అడిగితే బ్లాక్ మెయిల్ చేస్తున్నారని వారు తెలియజేశారు.అలాంటి పూజారి తమకు వద్దంటూ నూతన పూజారిన ఏర్పాటు చేయాలంటూ ఎమ్మెల్యే వద్ద వారు నినాదాలు చేశారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ స్పందించి ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్పీల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారమయ్యేలా చూడడంతో పాటు కూటమి ప్రభుత్వంలో ప్రతి దేవాలయం వద్ద పూజలు జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

# గ్రంథాలయాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి..

**ప్రిన్సిపల్ సర్వేశ్వరి, సౌమ్య లత**



రామగిరి మేజర్ న్యూస్: గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సర్వేశ్వరి కస్తూరిబా పాఠశాల ఎస్ ఓ సౌమ్య లత పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమము చాలా ఘనంగా నిర్వహించబడినది . ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సర్వేశ్వరి, కస్తూరిభా పాఠశాల ఎస్ ఓ సౌమ్య లత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వలీ హాజరవ్వడం జరిగినది. ముందుగా అతిథులచే జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగినది మరియు ప్రార్థన నిర్వహించడం జరిగినది. గ్రంథాలయ వారోత్సవాల గురించి సర్వేశ్వరి మాట్లాడుతూ గ్రంథాలయాలు దేవాలయాలు అని, పుస్తక నిలయాలు అని, ప్రతి ఒక్కరూ వచ్చి గ్రంథాలయంలో పుస్తకములు చదువుకోవాలి అన్నారు. అలాగే పుస్తకం చదవడం వల్ల ఎంతో జ్ఞానమును మనము స్వీకరించవచ్చు అన్నారు. అలాగే సౌమ్య లత మాట్లాడుతూ చినిగిన చొక్కా నైనా వేసుకో కానీ ఒక మంచి పుస్తకమును కొనుక్కో అని అన్నారు. శ్రీ వలీ ప్రసంగిస్తూ గ్రంథాలయాలను ప్రతి ఒక్కరు వినిగించుకోవాలని కోరారు. గ్రంథాలయ అధికారి రమణ మాట్లాడుతూ గ్రంథాలయాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు.ప్రసంగం అనంతరం గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన కాంపిటీషన్ లో పాల్గొని ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచడం జరిగినది.

## బోధన నాణ్యతలో
# మెరుగుదల కొరకే టీచ్ టూల్



**బొమ్మనహల్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సాల్ట్ ప్రోగ్రాం లో భాగంగా ప్రవేశపెట్టిన టీచ్ టూల్ అబ్జర్వేషన్ కార్యక్రమం చేపట్టినట్టు మండల విద్యాశాఖాధికారి మల్లికార్జున పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెండు రోజుల శిక్షణ తరగతులను మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేశారు . రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖలో మార్పుల కొరకు బోధనలో నాణ్యత కొరకు, ఉపాధ్యాయుల బోధనలు మెరుగుదల తెచ్చేందుకు ఉపాధ్యాయులలోని కొంతమందిని మరియు ఎంఈఓ కార్యాలయ సిబ్బంది సిఆర్పి ల ద్వారా పాఠశాలల్లోని తరగతుల బోధనను పరిశీలన చేయడం ద్వారా ఉపాధ్యాయుల బోధనకు మరియు బోధన విధానానికి, తరగతుల నిర్వహణ, విద్యార్థుల రెస్పాన్స్ కు సంబంధించి గ్రేడింగ్ ఇచ్చే విధానాన్ని చేపట్టడంతో పాటుగా ఎక్కడైతే లోపాలు ఉన్నాయో వాటికి సంబంధించి ఇన్ సర్వీస్ శిక్షణ తరగతులను నిర్వహించడానికి టీచ్ టూల్ ఉపయోగపడుతుందని రిసోర్స్ పర్సన్స్ అమరేష్ మరియు మధు లు తెలియజేశారు. అదేవిధంగా మండలంలో ఎంపికైన అబ్జర్వర్లకు గురువారం శుక్రవారాలలో శిక్షణను ఆర్పీలో ఇవ్వడం జరుగుతున్నది. అబ్జర్వర్సు వారి యొక్క పాఠశాలలు మరియు మండలంలోని పలు పాఠశాలల లో ఉపాధ్యాయుల బోధనను పరిశీలించి ఆన్లైన్ నందు నమోదు చేయడం జరుగుతున్నదని అందుకు తగిన శిక్షణను అందించారు. శిక్షకులు ఏడాది మొత్తంగా వారి యొక్క అబ్జర్వేషన్ను నోట్ చేసి ఎలా అప్లోడ్ చేయాలి వేటిని మాపనం చేయాలి అనే అంశాలకు సంబంధించి శిక్షణను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కార్యాలయ సిబ్బంది రామాంజనేయులు భాస్కర్, ఇస్మాయిల్, మంజప్పా, తదితరులు పాల్గొన్నారు.

# మాల్యంలో రెండు గంటలకే అంగన్వాడి సెంటర్లకు బీగాలు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు మండల పరిధిలోని మాల్యం గ్రామంలో అంగన్వాడి కేంద్రాలు ఒకటి రెండు సెంటర్లు మధ్యాహ్నం గంటలకే మూతపడ్డాయి. అంగన్వాడి కేంద్రం మూడు నందు పిల్లలు లేరు ఆయ ఒక్కరే ఉన్నారు. అంగన్వాడి సెంటర్లు తీస్తున్నారా లేదా పిల్లలు వస్తున్నారా లేదా అటెండ్స్ సరిగా ఉన్నాయా లేదా అని చూడాల్సిన సూపర్వైజరింగ్ అధికారులు నిర్లక్ష్య ధోరణి వలనే మండలంలో ఇస్తాను సారంగా సెంటర్లు వేలాపాలలు పాటించకుండా తలపలకు బీగాలు వేస్తూ మూతపడుతున్నాయి అని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మండలంలోని అంగనవాడి సెంటర్లను కనీసం వారానికి ఒకసారి అయినా పర్యవేక్షించి సక్రమంగా నడిచే విధంగా చూడాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# జూడో పోటీలలో జాతీయ స్థాయికి ఎంపికైన పేరూరు బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు.

**పీఈటి చంద్రకళ, విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ రమేష్ శెట్టి..**



రామగిరి మేజర్ న్యూస్: స్కూల్ గేమ్స్ నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపికలో పేరూరు గురుకుల పాఠశాల విద్యార్థుల అత్యంత ప్రతిభ కనబరచారు. శ్రీ సత్య సాయి మరియు అనంతపురం జిల్లా స్కూల్ గేమ్స్ వివిధ స్థాయిలలో అనగా మండల, డివిజన్ మరియు జిల్లాస్థాయిలో నిర్వహించిన పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయి మరియు జాతీయస్థాయికి ఎంపిక కావడం జరిగింది. అండర్-14 వాలీబాల్ జి .శ్రీకాంత్, కబడ్డీ ఎం. అశోక్, అండర్ -17 జూడో కె. అభి, హెచ్ .కార్తిక్ రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది అని పి ఈ టి చంద్రకళ పేర్కొన్నారు.ఇటీవల కాకినాడ డీఎస్ ఎ అకాడమీలో నిర్వహించిన అండర్- 17 జూడో పోటీలలో సత్తా చాటి కె.అభి వెండి పతకం మరియు కార్తీక్ బంగారు పతకం కైవసం చేసుకొని జాతీయస్థాయికి ఎంపిక కావడం జరిగిందని వ్యాయామ ఉపాధ్యాయురాలు చంద్రకళ తెలిపారు. జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులను , జాతీయస్థాయిలో ఎంపిక కావడానికి విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందించిన పీఈటి చంద్రకళను పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ శెట్టి మరియు ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది. జాతీయస్థాయిలో కూడా విద్యార్థులు మంచి ప్రతిభ చూపి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# అయ్యప్ప మాలధారణ భక్తాదులకు అన్న వితరణ చేయడం దైవ సేవతో సమానం..

**గురుస్వామి విజయకుమార్.**



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ అయ్యప్ప మాలధారణ భక్తాదులకు అన్న వితరణ (బిక్ష) నిర్వహించడం దైవ సేవతో సమానమని గురుస్వామి విజయకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పుట్టపర్తి రోడ్ షిరిడి సాయిబాబా ఆలయంలో అన్న వితరణ కార్యక్రమాన్ని గురుస్వామి విజయకుమార్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ బిజెపి జిల్లా అధ్యక్షులు డోలా రాజారెడ్డి గత రెండు సంవత్సరాలుగా ఈ సేవ చేయడం నిజంగా అభినందించదగ్గ విషయం అని తెలిపారు. అనంతరం డోలా రాజారెడ్డిని ప్రత్యేకంగా ఆలయ కమిటీ సభ్యులతో పాటు గురుస్వామి కూడా అభినందనలు తెలిపారు. మొదటిరోజు అన్న వితరణ కార్యక్రమానికి దాదాపు 600 మందికి పైగా అయ్యప్ప భక్తుడు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సూర్య ప్రకాష్, వీరనారాయణ, నారాయణరెడ్డి, రామలింగయ్య, నాయుడు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు సహకార సంఘచట్టాలపై అవగాహన అవసరం



**ఏపిఏం సర్దానప్ప**

కుందుర్పి మేజర్ న్యూస్ : మహిళా సంఘాల సభ్యులకు సహకార సంఘ చట్టాలపై అవగాహన ఎంతో అవసరమని వెలుగు ఏపీఎం సర్ధనప్ప పేర్కొన్నారు. వెలుగు ఏపీఎం సర్దానప్ప ఆధ్వర్యంలో గురువారం మండలంలోని వివిధ గ్రామైకసంఘాల సభ్యులనుకలిసి సహకార సంఘ సట్టాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏపిఏం మాట్లాడుతూ నేటికంప్యూటర్ సమాజంలో పురుషులతో మహిళలు అన్ని రంగాల్లోనూ ఉన్నతస్థాయిలో ఉన్నారని గ్రామ ప్రథమ పౌరురాలైన సర్పంచ్ నుండి దేశ ప్రథమ పౌరురాలైన రాష్ట్రపతి వరకు అన్ని రంగాలలోనూ ముందున్న మహిళలకు సహకార సంఘచట్టాలపై అవగాహన ఎంతో అవసరమన్నారు. అనంతరం వాటిపై మహిళాసంఘాల సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ శివన్న గ్రామైక్య సంఘం సభ్యులు యనిమేటర్లు, మహిళలు పాల్గొన్నారు



## వైసీపీ నాయకులను పెళ్లికి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

కనేకల్లు, మేజర్ న్యూస్ : సీనియర్ వైఎస్సార్ పార్టీ నాయకులు రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్న రాజశేఖర్ రెడ్డి కుమార్తె వివాహానికి కనేకల్ పట్టణంలోని వైఎస్సార్ పార్టీ సీనియర్ నాయకులు జయరాం రెడ్డి కుటుంబ సభ్యులను వారి నివాసంలో కలిసి వివాహ పత్రికను అందజేసి పెళ్లికి ఆహ్వానించారు. అనంతరం ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ వివాహ వేడుకను మరింత ఆనందోత్సాహాలతో నిర్వహించేందుకు అందరూ విచ్చేసి వధూవరులను ఆశీర్వదించాలని కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక అభిమానులు తప్పకుండా హాజరు కావాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు జయరాం రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉషారాణి, తుకారాం రెడ్డి, అబ్దుల్ రాఫ్ సైకిల్ సర్మాస్ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కారం ప్రభుత్వ లక్ష్యం..



మండల కన్వీనర్ కాలువ సన్నన్న.

గుమ్మగట్ట, మేజర్ న్యూస్: అభివృద్ధి సంక్షేమం, రాష్ట్ర ప్రగతి, లక్ష్యమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమాలతో ఆంధ్ర ప్రదేశ్ ప్రగతి సాధ్యమని, అనంతపురం జిల్లా రాయదుర్గం మండలం, గుమ్మగట్ట మండల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కాలువ అభిప్రాయపడ్డారు. మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా సమస్యల అభివృద్ధి పై జరిగే ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం 10:00 ల నుండి మధ్యాహ్నం వరకు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తారు. కావున మండలంలోని ప్రతి ఒక్కరు స్పందించి అభివృద్ధి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ తమకున్న అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన సమస్యలు పరిష్కరించేందుకు తోడ్పడాలన్నారు. అధికార పార్టీ నాయకులు సంబంధిత అధికారులతో చర్చించి ప్రభుత్వ లక్ష్యాన్ని గుర్తించి, సమస్యలు పరిష్కరించేందుకు బాధ్యత వహించేలా కృషి చేస్తామని ఆయన పిలుపునిచ్చారు.



## కెజిబివి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి..

### ఎస్‌టియు డిమాండ్

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : పుట్లూరు మండలము లో ఎస్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టి ఉపాధ్యాయుల నుండి సేకరించిన సమాచారం మేరకు కె జి బి వి లో పని చేస్తున్న వారికి తప్పకుండా ఎమ్ టి ఎస్ వర్తింప చేయాలని ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు ఎన్ రమణా రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతే కాకుండా కె జి బి వి ల లో బై పి సి గ్రూపు ఉన్న చోట ఇంటర్ వారికి తెలుగు, ఇంగ్లీష్ బోధనకు సి ఆర్ టి లను బోధనకు ఉపయోగిస్తున్నారు. ఇది అన్యాయం. వాస్తవంగా పి జి టి పోస్టు శాంక్షన్ చేసి పి జి టి ల చే విద్యార్థులకు బోధన అందించాలని ఎస్ టి యు డిమాండ్ చేసింది. అలాగే సి ఎల్ లు, ఒ హెచ్ లు కె జి బి వి ల లో పని చేస్తున్న వారికి ఎటువంటి అభ్యంతరాలు లేకుండా శాంక్షన్ చేయాలి. పి ఆర్ సి ప్రకటనకు ఆలస్యం అవుతున్న నేపథ్యం లో ఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షనర్ల కు ఐ ఆర్ 30 శాతం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న ఆర్థిక శెలవుల నగదు బకాయిలు ఉపాధ్యాయులకు వెంటనే చెల్లించాలి. గత పదవ తరగతి వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో పాల్గొన్న ఉపాధ్యాయులకు సి సి ఎల్ లు మంజూరు చేయాలి. గత సంవత్సరం పదవ తరగతి స్పాట్ వాల్యుయేషన్ లో పాల్గొన్న ఉపాధ్యాయులకు మూడు సబ్జెక్ట్ ల వారికి ఇంతవరకు రెమ్యునరేషన్ జమ చేయలేదు వెంటనే చెల్లించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎన్ రమణా రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శివచంద్ర ప్రసాద్, జిల్లా కార్యదర్శి తిరుపాల్ నాయుడు, గండికోట నారాయణ స్వామి, మండల అధ్యక్షుడు ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు.



## గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేత

బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ : శాఖ గ్రంథాలయం, బొమ్మనహాల్ నందు గురువారం గ్రంథాలయ అధికారి ఏ బాబా ప్రసాద్ ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా స్థానిక ఎంపీపీ స్కూల్ నందు వ్యాసరచన, చిత్రలేఖనం, రన్నింగ్ రేస్, ఫ్రాగ్ రేస్ మొదలగు పోటీలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు శాఖ గ్రంథాలయం నందు బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. గెలుపొందిన విద్యార్థులకు, ఎంఈఓ మల్లికార్జున, ప్రధానోపాధ్యాయురాలు సాయిలీల, గ్రంథాలయ అధికారి బాబా ప్రసాద్ వారి చేతుల మీద విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంఈఓ మల్లికార్జునకి, ప్రధానోపాధ్యాయురాలు సాయిలీల కి గ్రంథాలయ అధికారి శాలువాతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, గ్రంథాలయ గ్రంథాలయ పాఠకులు పాల్గొని విజయవంతం చేశారు.



## ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ని ఘనంగా సత్కరించిన క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యులు

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : రానున్న సార్వత్రిక ఎన్నికలలో పదవ క్లస్టర్ లో అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తామని నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘ నగర అధ్యక్షుడు, పదవ క్లస్టర్ ఇంచార్జ్ కాయగూరల శ్రీధర్ తెలిపారు. అనంతపురం నియోజకవర్గ 10వ క్లస్టర్ ఇంచార్జ్ గా తనను నియమించినందుకు అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు శ్రీధర్ కృతజ్ఞతలు తెలియజేశారు. 10వ డివిజన్ యూనిట్, కో యూనిట్, బూత్ కమిటీ సభ్యులతో కలిసి అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ ని అర్బన్ టిడిపి కార్యాలయం లో ఘనంగా సత్కరించారు. తనకు ఈ అవకాశం కల్పించిన శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ కి శ్రీధర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## శతాధిక వృద్ధురాలు మృతి



రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్ : మండలంలోని రాయంపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే ఎన్ సి శేషాద్రి సతీమణి లీలావతమ్మ(103) వయోభారంతో గురువారం హైదరాబాద్ లో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని రాయంపల్లి గ్రామం చెందిన లీలావతమ్మ గత కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండేది అన్నారు. హైదరాబాదులో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలు లీలావతమ్మ భర్త ఎన్ సీ శేషాద్రి 1955-62 వరకు రాయదుర్గం ఎమ్మెల్యేగా పనిచేశారన్నారు. మృతురాలికి ముగ్గురు కుమారులు ముగ్గురు కూతుళ్లు ఉన్నట్లు తెలిపారు

## ప్రధాని మోడీని కలిసిన కాయగూరల లక్ష్మీపతి



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి: భారత ప్రధాని నరేంద్ర మోడీ భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి వేడుకలలో పాల్గొనేందుకు పుట్టపర్తికి విచ్చేశారు. ఈ సందర్భంగా జనసేన సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి ప్రధాని మోడీని కలిసి అభివాదం చేశారు. ప్రధాని మోడీని కలవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## అంగరంగ వైభవంగా ఉన్నం ఉదయ్ భాస్కర్ చౌదరి జన్మదిన వేడుకలు



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని మాజీ శాసనసభ్యులు ఉన్నాం హనుమంతరాయ చౌదరి కార్యాలయంలో తన కుమారుడు ఉన్న ఉదయ్ భాస్కర్ చౌదరి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఏర్పాటు చేయబడిన కేకు కట్ చేసి నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## ఎస్జిఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలకు బెలుగుప్ప జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్-14 సాఫ్ట్బాల్ ఉమ్మడి జిల్లా సెలక్షన్స్ ఈనెల 19వ తేదీ బుధవారం అనంత స్పోర్ట్స్ విలేజ్, ఆర్డిటి అనంతపురం నందు జరిగాయి. ఈ ఎంపికలలో బెలుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి హరి సాద్విక్ (8వ తరగతి) ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. రాష్ట్రస్థాయి పోటీలు ఈ నెల 22 తేదీన పులివెందులలో జరిగే పోటీలలో పాల్గొంటాడు. అదేవిధంగా అండర్- 17 బేస్బాల్ ఉమ్మడి జిల్లా సెలక్షన్లు ఈ నెల 16వ తేదీన అనంతపురం ఆర్ డి టి స్పోర్ట్స్ మైదానం లోజరిగిన జిల్లా స్థాయిలో బెలుగుప్పకు చెందిన జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి రాజశేఖర్ 8వ తరగతి ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి అండర్-17 బేస్బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ రాష్ట్రస్థాయి బేస్బాల్ పోటీలు ఈ నెల నవంబర్ 26వ తేదీన నంద్యాల జిల్లా అహోబిలం లో జరుగు స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్-17 బేస్బాల్ పోటీలలో పాల్గొంటాడు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను గుత్తి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి మల్లారెడ్డి అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలలో గెల పొంది, జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఏం ఈ ఓ 2 హరికృష్ణ, ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, పిడి గోపాల్ రెడ్డి, గోవిందరెడ్డి కమిటీ చైర్మన్ రుద్రయ్య, ఉపాధ్యాయ బృందం రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

## రైతుసేవా కేంద్రాల సిబ్బందికి పంటకోత ప్రయోగాలపై శిక్షణ



కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా వివిధ రైతు సేవాకేంద్రాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు పంటకోత ప్రయోగలపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం మండలకేంద్రంలో జరిగినట్లు వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని రైతుసేవాకేంద్రం -1లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వ్యవసాయ అధికారి విజయ్ కుమార్, సహాయగణాంక అధికారిణి నాగలక్ష్మి, మరియు వ్యవసాయ విస్తరణ అధికారి కులశేఖర రెడ్డి మాట్లాడుతూ.. మండలంలో ఏడురకాల పంటలలో పధనాలుగు పంట కోతప్రయోగాలు నిర్వహించాలని, రైతుసేవాకేంద్ర సిబ్బందికి పంటకోత ప్రయోగాల నిర్వహణ, వివిధ పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విది, విధానాలను వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పంచాయతీల రైతు సేవా కేంద్రల ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రుద్రంపల్లి గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు గురువారం కన్నుల పండుగ నిర్వహించారు. అనేకమంది వాల్మీకి మహిళలు పూర్ణకుంభాలతో ప్రధాన వీధుల గుండా వాల్మీకి మహర్షి విగ్రహం వరకు బోనాలతో బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం పండ్లు, పలహారాలు కొబ్బరికాయలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి విగ్రహాన్ని రంగురంగుల పూలతో అందంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో అనేక మంది వాల్మీకి కుటుంబ సభ్యులు పాల్గొని కోలాహాలంగా జరుపుకున్నారు.

# ప్రజా దర్బార్ లో ప్రజా సమస్యల వెల్లువా...ప్రతి సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం...ఎమ్మెల్యే శ్రావణిశ్రీ



## అభివృద్ధి పనులకు అందరు సహకరించాలని కోరిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు.ప్రజల నుండి పలు సమస్యల పై నేరుగా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ శింగనమల మండల వ్యాప్తంగా వీధిలైట్లు, శానిటేషన్, నీటి సమస్య, రోడ్ల ఏర్పాటు, భూ ఆక్రమణలు, రెవెన్యూ, విద్యుత్ సమస్యలు, ఇంటి స్థలాలు, పక్కా గృహాల కోసం తదితర అంశాలపై ప్రజల నుండి వినతిపత్రాలు అందాయని తెలియజేశారు.గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వలన గ్రామాలలో చివరకు స్మశానవాటికలకు కూడా స్థలాలు లేవని తెలియజేశారు. ప్రజా దర్బారులో ప్రజలు ఇచ్చిన అర్జీలు, ఫిర్యాదు పత్రాలను పరిశీలించి సంబంధించిన శాఖ అధికారికి అందజేశామని అన్నారు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ముఖ్యంగా విద్యుత్ వీధి దీపాలు, పారిశుద్ధ్యం, నీటి వసతి, తదితర సమస్యల పరిష్కరించటంలో ఎందుకు నిర్లక్ష్యం వహించారని సంబంధించిన పంచాయితీ కార్యదర్శులు, విద్యుత్ సిబ్బంది పై అసహనం వ్యక్తం చేశారు.ప్రజా సమస్యల పట్ల శ్రద్ధ వహించి బాధ్యతగా పనిచేయాలని సూచించారు.స్మశాన స్థలాల ఆక్రమణ గురించి సర్వే చేయించి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అలాగే వ్యవసాయ రంగానికి సంబంధించిన విద్యుత్ సిబ్బంది కూడా రైతులను నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ముఖ్యంగా విద్యుత్ లైన్ మాన్లు రైతులకు అందించే విద్యుత్ విషయంలో చాలా శ్రద్ధ వహించాలని అన్నారు.కూటమి ప్రభుత్వం రాజకీయాలకు తావులేకుండా చిత్తశుద్ధితో కృషి చేస్తుంటే, అభివృద్ధి పనులకు వైసీపీ ప్రజాప్రతినిధులు తీర్మానాలు ఇవ్వకుండా అడ్డు కోవడం మంచిది కాదన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేషారెడ్డి,ఎంపీడీఓ భాస్కర్ ,సీడీపీఓ లలిత,సీఐ కౌలుట్లయ్య,ఏఓ అన్వేష్ కుమార్ ,హార్టికల్చర్ అధికారిణి శైలజా,పశు వైద్యాధికారి కిరణ్ కుమార్ రెడ్డి,తరిమెల వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్ ,ఎడీఈ రఘు,ఏపీఓ భాగ్యలక్ష్మి,ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరెడ్డి,హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు,ఏపీయం ఈశ్వరయ్య,బిజేపి మండల అధ్యక్షులు బొమ్మన ఓబిరెడ్డి,టిడిపి నాయకులు మారుతీ నాయుడు,దేగల కృష్ణమూర్తి,శాలిని దొర,సీ.వెంకటేష్ ,రాష్ట్ర డైరెక్టర్ యం.ఆదినారాయణ,రంగారెడ్డి,సురేష్ యాదవ్ , మాసూల చంద్ర,పరుశురామ్ ,బాలరాజు,బోయ సత్యనారాయణ,బోయ సురేష్ ,వీరాంజి,ఎర్రిస్వామి, సర్పంచులు రాజు,రమేష్ ,నాయకులు జిలాన్ సాబ్ , గోగుల నాగభూషణ,రహంతుల్లా,కొయ్యగూర పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

# 22, 23 తేదీల్లో పుట్టపర్తిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




**పుట్టపర్తి. మేజర్ న్యూస్:-** ఈనెల 22, 23 తేదీలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టపర్తిలో పర్యటించనున్నట్టు అధికార వర్గాలు పేర్కొన్నాయి.22 తేదీ ఉదయం 8.15 గంటలకు విజయవాడ నుంచి పుట్టపర్తికి ప్రత్యేక విమానంలో ముఖ్యమంత్రి పుట్టపర్తికి రానున్నారు.10:30 గంటలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మకు స్వాగతం పలికిన అనంతరం 11 గంటలకు ప్రశాంతి నిలయంలో రాష్ట్రపతి ముర్ముతో కలిసి భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో పాల్గొననున్నారు. మధ్యాహ్నం 12:20 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయంలో రాష్ట్రపతి ముర్మకు వీడ్కోలు పలికిన అనంతరం 3.50 గంటలకు ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ కు ముఖ్యమంత్రి స్వాగతం పలుకనున్నారు. సాయంత్రం 4 గంటలకు శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవానికి ఉపరాష్ట్రపతితో కలిసి హాజరుకానున్న సీఎం చంద్రబాబు నాయుడు. రాత్రికి పుట్టపర్తిలోనే బసచేసి 23 తేదీ ఆదివారం 9 గంటలకు శ్రీసత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో పాల్గొననున్న ముఖ్యమంత్రిపుట్టపర్తి నుంచి బయల్దేరి మద్యాహ్నం 1 గంటకు ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి వెళ్లనున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి.

# సర్వజన ఆస్పత్రి వద్ద అన్నదానం..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్ పర్సన్ నిర్మలమురళి చేతుల మీదగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం చేశారు. ట్రస్ట్ సభ్యులు కల్లమడి రవీంద్రనాథ్, సతీమణి రమాదేవిల పెళ్లి రోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేయడం మాకు ఎంతో సంతోషంగా ఉంది. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో సుదూర ప్రాంతాల నుంచి ప్రభుత్వ ఆసుపత్రికివస్తున్నపేద ప్రజల ఆకలి తీర్చడం మరింత సంతోషంగా ఉన్నారు. అవసరంలోనూఆపదలో ఉన్నవారికి విలున్న ప్రతి ఒక్కరూ సహాయం చేయాలనికోరారు. ఇవాళదాదాపు 200మందికి పైగాఅన్నదానం చేశామన్నారు. మాట్రస్ట్ కోసం దాతలు ఇస్తున్న సహకారం మరువలేనిదని, ఇవాళ పెళ్లిరోజు జరుపుకుంటున్నకల్లుమడి రవీంద్రనాథ్, సతీమణి రమాదేవికి పెళ్లి రోజు శు భాకాంక్షలు తెలియజేశారు. మరింత మంది దాతల సహకారం ట్రస్ట్ కు ఎల్లవేళలా అండగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఓబులపతి, కిష్టప్ప, నబిరసూల్, దామోదర్ పాల్గొన్నారు.





# కుష్టు వ్యాధి ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించండి..

## డాక్టర్ జయలక్ష్మి

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి,జిల్లా కుష్టు, ఎయిడ్స్ మరియు క్షయ వ్యాధి నియంత్రణ అధికారి డాక్టర్ బి. జయలక్ష్మి ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్ర పరిధిలో జరుగుతున్న కుష్టు వ్యాధి ఇంటింటి సర్వే కార్యక్రమం గురించి అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అనుమానిత కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం అమలు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఎంఓ నాగన్న, డిస్ట్రిక్ట్ సూపర్ వైజర్ రమణ ,టి.బి డాట్ సూపర్ వైజర్ మహేష్, వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్,సీహెచ్ గంగాధర్ , పి. హెచ్. ఎన్ గ్రేస్ లత పర్యవేక్షకులు నాగమ్మ , చంద్రశేఖర రెడ్డి , స్టాప్ నర్సు జయ లలిత మరియు ల్యాబ్ టెక్నిషియన్ తిప్పేస్వామి పాల్గొన్నారు.

# ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌లో నిర్మాణాలపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఫోకస్

**ఏపీఐఐసీ అధికారులతో ఎమ్మెల్యే దగ్గుపాటి సమీక్ష**

**చిన్న తరహా పరిశ్రమల వారికి అన్ని సౌకర్యాలు ఉండాలి**

**ఎక్కువ మందికి ఉపాధినిచ్చే విధంగా దృష్టి సారించాలన్న ఎమ్మెల్యే**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఇటీవల అనంతపురం నగరంలో శంకుస్థాపన జరిగిన ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లో నిర్మాణాలపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఫోకస్ చేశారు. నగరంలోని సిరికల్చర్ కార్యాలయ ఆవరణంలో ఈనెల ఫ్లాంటేడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. మొత్తం 4ఎకరాల విస్తీర్ణంలో 16 కోట్లతో ఇక్కడ పార్క్ ఏర్పాటు చేసేలా ప్రణాళికలు చేశారు. ఈనేపథ్యంలో ఇక్కడ భవనాల నిర్మాణాలపై ఎమ్మెల్యే దగ్గుపాటి దృష్టి సారించారు. ఇందులో భాగంగా ఆర్.అండ్.బి అతిథి గృహంలో ఏపీఐఐసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అక్కడ ఎలాంటి భవనాలు నిర్మిస్తున్నారన్న దానిపై ఆరా తీశారు. చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసే వారికి అన్ని సౌకర్యాలు ఉండాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. అలాగే ఉన్న స్థలాన్ని సద్వినియోగం చేసుకుని నిర్మాణాలు చేపట్టాలన్నారు. వీలైనంత ఎక్కువ మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చేలా చూడాలన్నారు. దీంతో పాటు పలు అంశాలపై అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనలు చేశారు. ఈ సమీక్షలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నాగ కుమార్, టెక్నికల్ ఆఫీసర్ దేవకాంతమ్మ, అధికారులు విశ్వ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సేవలో సొసైటీలు

## పర్సన్ ఇన్చార్జ్ జనార్ధన్



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం, స్థానిక రైతుల భాగస్వామ్యంతో ముదిగుబ్బ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గత 98 సంవత్సరాలుగా రైతాంగం, చేతివృత్తులు, మహిళా సంఘాల వారికి సేవలందిస్తూ శత వసంతాలకు చేరువకావడం గర్వించదగ్గ విషయమని ముదిగుబ్బ సొసైటీ పర్సన్ ఇంచార్జ్ జనార్ధన్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయం ఆవరణలో 72వ అఖిల భారత సహకార సంఘం వారోత్సవ కార్యక్రమాలను వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఎగరవేసి గౌరవ వందనం అందజేశారు. అనంతరం పర్సన్ ఇన్చార్జి జనార్ధన్ మాట్లాడుతూ స్థానిక రైతాంగా సాగు అవసరాలు తీర్చడానికి ముదిగుబ్బ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఫిబ్రవరి 4 1927లో ప్రభుత్వం స్థానిక రైతుల భాగస్వామ్యంతో ప్రారంభించడం జరిగిందన్నారు. సొసైటీ ద్వారా స్వల్పకాలిక రుణాల ద్వారా వ్యవసాయ సాగు అవసరాలకు, దీర్ఘకాలరుణాల ద్వారాపాడి పెంపకం, పండ్లతోటలు పెంపకం, చిన్నపరిశ్రమల ఏర్పాటు, చేతి వృత్తుల అభివృద్ధితోపాటు వివిధ రకాల రుణాలు అందివ్వడం జరిగిందన్నారు. ఖాతాదారుల, ప్రజల ఆర్థిక అవసరాలు తీర్చడానికి పలు పథకాలు రూపొందించి అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సొసైటీ ఆర్థిక స్వావలంబన కోసం పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. స్వల్ప దీర్ఘకాల రుణాలు పొందిన ఖాతాదారులు వాటిని సకాలంలో చెల్లించి సొసైటీ అభివృద్ధికి, మరికొందరికి సొసైటీ సేవలందించడానికి సహకరించాలని ఈ సందర్భంగా కోరారు, ముదిగుబ్బ సొసైటీ పరిధిలో 7230 మంది, రాళ్ల అనంతపురం సొసైటీ పరిధి లో 2100 సభ్యత్వం కలిగి ఉన్నారన్నారు. రైతాంగ అభివృద్ధికి ఏర్పాటుచేసిన సొసైటీల అభివృద్ధికి, సేవలు విస్తరించడానికి అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్ శివకుమార్, ముదిగుబ్బ సీఈవో శ్రీనివాసులు, వైకుంఠ వాసరెడ్డి, అనంతపురం సీఈఓ మహేష్ బాబు, మౌలా సహేబ్, సాంబశివ, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఆపన్నహస్తం కోసం ఎదురు చూపు



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎం. అగ్రహారం పంచాయతీ తిరుమల దేవరపల్లి గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు అనిమల ఆంజనేయులు గత పది రోజుల కిందట తాటి చెట్టు నుండి ప్రమాదవశాత్తు కిందపడటం పడ్డాడు. గమనించిన బంధువులు కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు. ప్రస్తుతం అంజనేయులు ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని, ప్రభుత్వం, దాతలు దయ తలచి ఆదుకోవాలని వారి కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానంగా ఉన్నారు. పొట్ట కోటి కోసం వెళ్తే.. ప్రమాదం జరిగి కుటుంబం తీవ్ర విషాదంలో నెలకొంది. దాతలు చేసే సాయంతో మా కుటుంబం నిలబడుతుందని అతని భార్య వేడుకుంటుంది.

## మునిమడుగు గ్రామ పంచాయతీ నందు
# కోటిసంతకాల సేకరణ కార్యక్రమం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** వై.యస్.ఆర్ సీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి సూచనల మేరకు గురువారం పెనుగొండ మండలం మునిమడుగు పంచాయతీ లో సత్య సాయి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షు రాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శఉషాశ్రీచరణ్ ఆదేశాల కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వైసిపి నాయకులు నిర్వహించారు. ప్రభు త్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతి రేకంగా ప్రజా మద్దతు కోరుతూ కోటి సంత కాలు సేకరణ సేకరిం చినట్లు నాయకులు పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో మండలం లోని ప్రజా ప్రతి నిధులు, వైసీపీ నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విత్తన ఉలవలు పంపిణీ ప్రారంభం

**తనకల్లు, మేజర్ న్యూస్ :** ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించేం దుకు ప్రభుత్వం అందిస్తున్న 80 శాతం సబ్సిడీతో ప్రత్యామ్నాయ విత్తన ఉలవలు పంపిణీ నేటి నుండి ప్రారంభమైంది. తనకల్లు సచివాలయం-1, 3, చీకటిమానిపల్లి, ఈతోడు, బొంతలపల్లి, గేమేనాయక్ తండా, కోటపల్లి, మలిరెడ్డిపల్లి సచివాలయాలకు చెందిన రైతులు తమ పరిధిలోని రైతు సేవాకేంద్రాల ద్వారా ఈ విత్తనాలను పొందవచ్చని వ్యవసాయ శాఖ ఏవో భారతి పత్రికా ప్రకటనలో తెలిపారు. రైతులకు తగ్గింపు ధరలో నాణ్యమైన విత్తనాలను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు. సాధారణంగా క్వింటల్ ధర రూ.5600 అయినప్పటికీ, ప్రభుత్వ సబ్సిడీగా రూ. 4480 వర్తించడంతో రైతులకు కేవలం 20 శాతం మాత్రమే చెల్లించి విత్తనాలను పొందే అవకాశం లభిస్తోంది. ఈ చర్య ద్వారా పంటల వ్యయభారం మరింతగా తగ్గనున్నదన్నారు.సబ్సిడీ విత్తనాలను పొందేందుకు రైతులు పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డ్, మొబైల్ తో రైతుసేవా కేంద్రంలో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. నమోదు తర్వాత ఉలవ విత్తనాల పంపిణీ చేపడుతున్నట్లు తెలిపారు. ప్రత్యామ్నాయ పంటల సాగు ద్వారా భూసారాన్ని కాపాడుకోవడంతో పాటు ఆదాయాన్ని పెంపొందించుకునే వీలుందని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.

# కొందరి అసూయకు 20 కోళ్లు బలి



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** కొందరి ఈర్ష్య, అసూయ, ఓర్వలే నితనం గుర్రై సుమారు 20 పెంపుడు కోళ్లు విషపు బారినపడి మృతిచెందడం జరిగింది.బాధితుడి వివరాలు ఇలాఉన్నాయి. మండలపరిధిలోని దొరిగల్లుకు చెందిన చాకలి శ్రీనివాసులు సుమారు 40 కోళ్లను పెంచు కుంటూ..అవసరమైన సమయంలోవాటిని విక్రయిస్తూ జీవనం పొందుతున్నారు. బుధవారంరాత్రి ఇంటి ఆవరణలో కోళ్లను గంపకింద ఉంచి గురువారం తెల్లవారుజామున గంపను తెరిచి చూడగా అందులో సుమారు 20 కోళ్లు మృతి చెంది ఉండడం గుర్తించడం జరిగిందన్నారు. బుధవారం రాత్రి సైతం కొన్ని కోళ్లు మృతి చెందడంతో వ్యాధికి గురై ఉంటాయని భావించడం జరిగిందని, తెల్లవారుజాముని మరికొన్ని కోళ్లు మృతి చెందడంతో పరిసరాలను పరిశీలించగా విషపు గుళికలను గుర్తుతెలియని వ్యక్తులు వేసినట్లు గుర్తించడం జరిగిందన్నారు. తనకు ఎవరితోనూ మనస్పర్ధలు, ఘర్షణలు గానీ లేవని కేవలం ఈర్ష్య, అసూయ, ఓరువలేని తనం తోనే మూగజీవాల ప్రాణాలు తీశారని కన్నీటి పర్యంతమయ్యారు.

## ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాజమొల్లపల్లి గ్రామం లో మండల వైద్యాధి కారిణి అలేఖ్య ఆధ్వర్యంలో గురువారం ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి 45 మందికి మందులు అందించారు. డాక్టర్ అలేఖ్య గ్రామాల్లో పురవీధుల గుండా తిరుగుతూ ప్రజల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారికి తగు సూచనలు, సలహాలిచ్చారు. అమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలని, మురుగునీరు నిల్వ ఉంచ కుండా ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తిన ఆరోగ్య కార్యకర్తకు తెలియజేయాలన్నారు. పిమ్మట ఆరోగ్య కేంద్రానికి విచ్చేసి నేరుగా వైద్యులను సంప్రదించాలన్నారు. శిబిరంలో సూపర్వైజర్ సుధాకర్, ఏఎన్ఎం గీతాశ్రీ, ఎమ్. యల్ హెచ్ పి గాయత్రి, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మీ నారాయణ, ఆశాలు సునీత, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ ముగింపు వారోత్సవాలు



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయం 58వ ముగింపు వార్షి కోత్సవాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల విద్యార్థులు నాగార్జున హైస్కూల్ విద్యార్థులతో వ్యాస రచన క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీడీవో పార్థసారథి హాజరయ్యారు. విద్యార్థిని, విద్యార్థులకు బహు మతులు అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అజ్ఞానీ తొలగించి విజ్ఞానం అనే జ్యోతిని వెలుగు నింపుతుందీ తెలిపారు. ఈ కార్య క్రమంలో గ్రంథాలయం అధికారి పర్యాభాను ఉన్నత పాఠశాల విద్యార్థులు నాగార్జున హై స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై వ్యక్తి మృతి



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** నల్లమాడ సమీపంలో కొండ్రవారిపల్లి కి వెళ్లే దారిలో ఈశ్వర్ వాటర్ ప్లాంట్ వెనుక వైపున ఉన్నముళ్లపొదల్లో అతిగా మద్యం సేవించి ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులకు మృతుడు భార్య తులసమ్మ ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లి సమీపంలో ఉన్న బాబా కాలనీకి చెందిన ఆంజనేయులు (54) అనే వ్యక్తి ప్లాస్టిక్ సామాన్లు, గుజిరి ఏరుకొని జీవనం సాగించేవాడు. ఈ క్రమంలోనే రెండు రోజుల క్రితం గుజిరి ఏరుకునేందుకు నల్ల మాడ ప్రాంతానికి యధావిధిగా వచ్చినట్లు తెలిపారు. అతిగా మద్యం సేవించి మృతి చెందాడని, సమీప వాసులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు తెలియజేశారు. మృతుని పక్కన ఉన్న ఆటో నెంబర్ ద్వారా మృతుని చిరునామాను గుర్తించి విషయాన్ని అతని భార్య కు తెలియజేసారు. మృతునికి నలుగురు ఆడపిల్లలు సంతానం గా ఉన్నారు. స్థానిక ఎస్ హెచ్ ఓ శ్రీనివాసులు కేసు నమోదు చేసుకొని, పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని కదిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## సబ్సిడీతో ఉలవలు పంపిణీ



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఓరువాయు రైతు సేవ కేంద్రం వద్ద వ్యవసాయ అధికారులు సబ్సిడీ ఉలవలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టిడిపి సీనియర్ నాయకులు మండల బీసీ సంఘం అధ్యక్షులు కదిరిసాని దేవేంద్ర గౌడ్ విచ్చేసి ఆయన చేతులు మీదుగా రైతన్నలకు ఉలవలు సబ్సిడీ ప్యాకెట్లను అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సకాలంలో చిరుధాన్యాలు పంపిణీ చేయడం ద్వారా అధిక దిగుబడితో లాభాలు పొందుతారని, రైతు పెట్టుబడి కింద తక్కువ ఖర్చుతో ఉలవలు సాగు చేయవచ్చని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా రైతన్నల ఖాతాలో రూ.7వేలు జమకావడం తో రైతుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని పేర్కొన్నారు. అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన కొనసాగుతున్నదని ఇచ్చిన హామీలను నెరవేర్చుట తో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది యుగంధర్, నాగిరెడ్డిలతో పాటు పలువురు, గ్రామస్తులు రైతన్నలు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం

### మండల క్లస్టర్ ఇంచార్జ్ గుత్తా ప్రసాద్



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాత సుఖీభవపథకం ద్వారా రైతన్నల ఖాతాల్లో రూ.7వేలు జమ కావడం తో రైతుల కళ్ళల్లో ఆనందం, సంతోషం వ్యక్తమవుతోందని మండల క్లస్టర్ ఇంచార్జ్ గుత్తాప్రసాద్ తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతన్నలకు అండగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలుపరిచిందని, కదిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వ ర్యంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిరంతరం ప్రజా శ్రేయస్సుకు కృషి చేస్తున్నారని, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ఘనత మా ప్రభుత్వాన్నిదని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందు కెళ్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు రుణపడి ఉంటారన్నారు.

# మెదడులోని రక్తనాళాలకు అరుదైన చికిత్స

- ❖ తీవ్రమైన తలనొప్పి, మతిమరుపు లాంటి సమస్యలు
- ❖ లక్ష మందిలో ఒకరికే వచ్చే అత్యంత అరుదైన సమస్య
- ❖ ఆరు గంటల శస్త్రచికిత్సతో నయం చేసిన కిమ్స్ సవీరా వైద్యులు




**అనంతపురం, మేజర్ న్యూస్ నవంబర్ 20:** ఆయన కాయకష్టం చేసుకునే రైతు. వయసు 47 ఏళ్లు. అప్పటివరకు పెద్దగా ఆరోగ్య సమస్యలు కూడా ఏమీ లేవు. కానీ ఉన్నట్టుండి ఒకరోజు విపరీతమైన తలనొప్పి వచ్చింది. తర్వాత క్రమంగా కొన్ని విషయాలు మర్చిపోవడం మొదలైంది. దీంతో ఆయన అనంతపురంలోని కిమ్స్ సవీరా ఆస్పత్రికి వచ్చారు. ఇక్కడ ఆయనను క్షుణ్ణంగా పరీక్షించి, సంక్లిష్టమైన శస్త్రచికిత్స చేసి నయం చేసిన కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డాక్టర్ సి. అనిల్ మరియు డా. మురళీ ఇందుకు సంబంధించిన వివరాలు తెలిపారు. "కనేకల్లుకు చెందిన పకీరప్ప అనే ఆ రైతు తీవ్రమైన తలనొప్పి, మతిమరుపు, ఇతర లక్షణాలతో మా వద్దకు వచ్చారు. వెంటనే ఆయనకు సీటీ యాంజియోగ్రామ్ పరీక్ష చేసి అసలు సమస్య ఏంటన్నది తెలుసుకునే ప్రయత్నం చేశాం. అప్పుడు ఆయనకు ఆర్టెరియోవీనస్ మాల్‌ఫార్మేషన్ (ఏవీఎం) అనే సమస్య ఉందని తెలిసింది. సాధారణంగా మనకు రక్తనాళాల నుంచి కాపిలరీల గుండా మెదడులోకి రక్తప్రసారం అవుతుంది. కానీ, ఈయన విషయంలో అలా కాకుండా నేరుగా రక్తనాళాల నుంచి నరాల్లోకి రక్తం వెళ్లిపోయింది. దాంతో నరాలు బాగా ఉబ్బిపోయాయి. అవి సరిగ్గా మెదడులో కీలక ప్రాంతాల వద్దే ఉబ్బడంతో ఈయనకు మతిమరుపు లాంటి సమస్యలు వచ్చాయి. దాన్ని అలాగే వదిలేసి ఉంటే ఉబ్బిన నరాలు పగిలిపోయి.. ప్రాణాపాయం సంభవించే ప్రమాదం ఉంటుంది. ఇలా ఉబ్బిన నరాలు సరిగ్గా మెదడులో మాట, కదలికలను నియంత్రించే ప్రాంతంలో ఉండడంతో వాటిని తొలగించడం చాలా సంక్లిష్టమైన ప్రక్రియ అవుతుంది. కన్సల్టెంట్ న్యూరోసర్జన్లు డాక్టర్ సి. అనిల్, డాక్టర్ మురళీ మోహనకృష్ణ కలిసి అత్యాధునిక మైక్రోసర్జికల్ విధానాలు, ఇంట్రా ఆపరేటివ్ మానిటరింగ్ సహాయంతో శస్త్రచికిత్స మొదలుపెట్టారు. దాదాపు ఆరు గంటలకు పైగా సాగిన ఈ శస్త్రచికిత్సలో అత్యంత జాగ్రత్తగా ఉబ్బిన నరాలను పూర్తిగా తొలగించారు. దాంతో మెదడులోకి రక్తప్రసారం సాధారణ స్థితికి చేరుకుంది. ఇలా ఏవీఎం అనేది లక్షమందిలో ఒకరికి మాత్రమే వచ్చే అత్యంత అరుదైన సమస్య. ఈ శస్త్రచికిత్స చేసిన తర్వాత రోగి చాలా త్వరగా కోలుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకపోవడంతో ఐదో రోజునే ఆయన్ను డిశ్చార్జి చేశాం. మాట, నడక అన్నీ సాధారణంగానే ఉంటూ.. ఆయన తన పనులన్నీ తాను చేసుకోగలుగుతున్నారు. సాధారణంగా ఇలాంటి సమస్యలు పుట్టుకతోనే ఉంటాయి. అయితే, నరాలు ఉబ్బడం అనేది క్రమంగా పెరిగే సమస్య కావడంతో తీవ్రమైన తలనొప్పి, ఇతర లక్షణాలు కనిపించేవరకు చాలామందికి తెలియదు. ప్రధాన రక్తనాళాల నుంచి ఎక్కువ మొత్తంలో వచ్చే ప్రవాహాన్ని కాపిలరీ నెట్‌వర్క్ కొంత నెమ్మదింపజేస్తుంది. అప్పుడు మెదడుకు కావల్సినంత స్థాయిలో మాత్రమే రక్తం వెళ్తుంది. అలా కాకుండా నేరుగా వెళ్లిపోవడం వల్ల రక్తప్రసారం ఎక్కువ అయ్యి ఈ సమస్య వస్తుంది. నరాలు పగిలితే అంతర్గత రక్తస్రావం అయ్యి, ప్రాణాలకే ముప్పు సంభవిస్తుంది. ఇలాంటి సమస్యలకు ఇంతకుముందైతే బెంగళూరు, హైదరాబాద్, చెన్నై లాంటి పెద్ద నగరాలకు వెళ్లాల్సి వచ్చేది. అయితే ఇప్పుడు కిమ్స్ సవీరా ఆస్పత్రిలో అత్యంత నిపుణులైన వైద్యబృందం ఉండడంతో పాటు అత్యాధునిక సదుపాయాలు కూడా అందుబాటులో ఉండడంతో ఎలాంటి సంక్లిష్టమైన మెదడు శస్త్రచికిత్సలైనా ఇక్కడే చేసే వీలుంది. అందువల్ల అనంతపురం జిల్లాతో పాటు రాయలసీమ జిల్లాల్లో కూడా ఇలాంటి ప్రధాన సమస్యలకు ఇక్కడే చికిత్స పొందొచ్చు" అని డాక్టర్ సి. అనిల్ వివరించారు.




## ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో ఈనెల 14 నుంచి 20 తేది వరకు వారం రోజులు నిర్వహించిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని శ్రీ పొట్టి శ్రీరాములు జడ్పీ హైస్కూల్ పాఠశాలలో విద్యార్థులకు చిత్ర లేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు గ్రంథాలయ అధికారి ఆర్. మల్లికార్జున,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శశికళ, ఉపాధ్యాయులు శేషాద్రి, శేఖర్, విశ్వనాథ్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

### మహా పాదయాత్రను

## జయప్రదం చేయండి

### -ముస్లిం ఐక్య వేదిక విద్యార్థి విభాగం సత్యసాయి జిల్లా అధ్యక్షులు వసీం బేగ్



**మడకశిర మేజర్ న్యూస్:** ముస్లింలకు రాజకీయ రిజర్వేషన్ అందించాలని కోరుతూ ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో డిసెంబర్ నెల 1 వ తేదీన నంద్యాల లో చేపట్టే మహా పాదయాత్రను జయప్రదం చేయాలని ముస్లిం ఐక్యవేదిక విద్యార్థి విభాగం సత్యసాయి జిల్లా అధ్యక్షులు వసీం బేగ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముస్లిం సమాజం దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, రాజకీయ రంగంలో మాత్రం తీవ్రమైన వెనుకబాటుతనానికి గురవుతోందని గ్రామ స్థాయి నుండి పార్లమెంట్ వరకు ప్రజా ప్రతినిధుల్లో ముస్లింల వాటా అత్యల్పంగా ఉండటం విచారకరమన్నారు. ఈ పరిస్థితులలో ముస్లింల కోరికలు, సమస్యలు, హక్కులు శాసనసభలలో ప్రతిబింబించాలంటే తప్పనిసరిగా ముస్లిం లకు రాజకీయ రిజర్వేషన్ లను కల్పించాలన్నారు. సచర్ కమిటీ, రంగా నాథన్ మిశ్రా కమిటీలు ముస్లింల సామాజిక, ఆర్థిక, విద్యా వెనుకబాటుతనాన్ని స్పష్టంగా నిరూపించాయన్నారు. ఈ నివేదికలు ఏ ప్రభుత్వమైనా వెంటనే అమలు చేయాల్సిన చట్టబద్ధమైన బాధ్యత అయినప్పటికీ సంవత్సరాలుగా ఈ నివేదికలు పట్టించుకోకపోవడం ముస్లింలలో తీవ్ర ఆవేదనకు దారితీస్తోందన్నారు. ఈ నేపథ్యంలో ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో డిసెంబర్ ఒకటవ తేదీన నంద్యాలలో చేపట్టే మహా పాదయాత్ర ముస్లిం సమాజ హక్కుల పరిరక్షణ కోసం చారిత్రాత్మక పోరాటానికి నాంది పలుకుతున్నామన్నారు.. ఈ పాదయాత్ర ద్వారా ముస్లింలకు రాజకీయ రిజర్వేషన్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఒత్తిడికి గురి చేయడం, సచర్ కమిటీ, మిశ్రా కమిటీ సిఫారసులను అమల్లోకి తేవాలని డిమాండ్ చేయడం ముస్లిం యువతలో అవగాహన పెంపొందించడం, అన్ని వర్గాల ప్రజల్లో ఐక్యత, న్యాయం, సమానత్వం సందేశాన్ని విస్తరించడం అనే లక్ష్యాలను ముందుంచుతున్నామని వసీమ్ బేగ్ తెలిపారు. ముస్లింలపై వివక్ష, అన్యాయం తగ్గాలంటే రాజకీయంగా శక్తివంతం కావాలని పథకాలు, నిధులు, సంక్షేమ కార్యక్రమాలు నిజంగా ముస్లిం వర్గాలకు చేరాలంటే మన వర్గానికే చెందిన ప్రజా ప్రతినిధులు అవసరం. అందువల్ల రిజర్వేషన్ కోసం జరగబోయే ఈ పాదయాత్రలో ప్రతి కుటుంబం, ప్రతి యువకుడు, ప్రతి ముస్లిం సంఘం, విద్యార్థులు, మద్దతుదారులు అందరూ భాగస్వామ్యం కావాలని వసీమ్ బేగ్ పిలుపునిచ్చారు. ముస్లిం ఐక్యవేదిక చేపడుతున్న ఈ పాదయాత్ర కేవలం నిరసన కార్యక్రమం మాత్రమే కాదు ముస్లిం హక్కుల కోసం ఒక ప్రజా ఉద్యమం, భవిష్యత్ తరాల కోసం ఒక పునాది, సమాజం కోసం ఒక స్వరపతాకం ఈ మహా పాదయాత్రను విజయవంతం చేయాలని ముస్లిం సోదరులకు వసీమ్ బేగ్ విజ్ఞప్తి చేశారు.

## డిసెంబర్ 10న అనంతలో సిపిఐ వంద సంవత్సరాల వేడుకలు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి. జగదీష్




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) వంద సంవత్సరాల వేడుకలను డిసెంబర్ 10న అనంత నగరంలోని లలిత కళా పరిషత్ లో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్ పేర్కొన్నారు. నగరంలోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, కార్యవర్గ సభ్యులు జాఫర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ సిపిఐ ఆర్భవించి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా.. డిసెంబర్ 10న.. లలిత కళాపరిస్థితిలో కమ్యూనిస్టు పార్టీలో సుదీర్ఘకాలం పనిచేస్తున్న.. నాయకుల ఆత్మీయ కలయిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు.స్వాతంత్ర పోరాటం నుంచి నేటి వరకు కమ్యూనిస్టు పార్టీలో క్రియాశీలకంగా పని చేసిన కుటుంబాలను పార్టీ వంద సంవత్సరాల పూర్తవుతున్న సందర్భంగా ఒక వేదిక మీదకు తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా ,జాతీయ కార్యదర్శి రామకృష్ణ ,రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య హాజరవుతున్నారని తెలిపారు. ఈ ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు సి. మల్లికార్జున, జె. రాజారెడ్డి ,కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీరాములు, కేశవరెడ్డి, రామకృష్ణ ,నారాయణస్వామి, పద్మావతి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం

### - హాజరైన వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప



**గుడిబండ, రూరల్ న్యూస్:** కూటమి ప్రభుత్వంలో మెడికల్ కాలేజీ లను ప్రైవేటు పరం చేయడాన్ని నిరసిస్తూ గురువారం మండల పరిధిలోని మోర్ భాగల్ గ్రామంలో వైఎస్ఆర్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్ప ఆధ్వర్యంలో నాయకులు రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజల నుంచి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఈ సందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ పేద విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలో నెట్టుతు, సంపద సృష్టిస్తానని రాష్ట్ర ప్రజలను నమ్మపలికారన్నారు. ఉన్న ఆస్తులను సంపన్నులకు కట్టబెట్టాలన్న ప్రయత్నం చేస్తున్న చంద్రబాబు చరిత్ర హీనులుగా మిగిలిపోతారన్నారు. డాక్టరు చదవాలన్నది ప్రతి పేద విద్యార్థి కళ, ఆ కలను సాకారం చేయడానికి దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయనటువంటి ఒక చారిత్రాత్మకమైనటువంటి నిర్ణయాన్ని వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చి 17 మెడికల్ కాలేజీలను ప్రారంభించారన్నారు. ప్రజలకు మంచి చేస్తాం పంటలకు నీళ్లు అందిస్తాం, తక్కువ ధరలకు మంచి ఎరువులు అందిస్తాం, పిల్లలకు మంచి చదువులు చెప్పిస్తాం అని చెప్పే నాయకులను చూశాను కానీ, మీకు నాణ్యమైన మద్యాన్ని తక్కువ ధరకు అందిస్తామని అని చెప్పే నాయకుడు చంద్రబాబు నాయుడని ఆయన తెలిపారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు పూర్తయితే ఎంతోమంది పేద విద్యార్థులు డాక్టర్లుగా తయారవడమే కాకుండా రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందన్నారు.కానీ ఈ కూటమి ప్రజా ప్రతినిధులు మాత్రం మద్యం షాపులు, బెల్టు షాపులు నిర్వహిస్తున్నారన్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే కేసులు పెడతూ పోలీసు వ్యవస్థను కూడా కూటమి నాయకులు నాశనం చేస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడి. 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో ప్రజలకు ఉపయోగ పడే ఏ ఒక్క పథకమైన ప్రవేశపెట్టారా అని ఆయన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. గత వైసీపీ ప్రభుత్వంలో కొనసాగించిన పథకాలకు పేర్లు మార్చి నేనే కనిపెట్టాను అని చెప్పుకొని నీచమైన రాజకీయ స్థితిలో సీఎం చంద్రబాబు నాయుడు ఉన్నారని సమన్వయ కర్త ఈరలక్కప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు డి ఎల్ యంజారేగౌడ్, పంచాయతీ అధ్యక్షులు హెగ్డే రామకృష్ణ, గుడ్డదహల్లి నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు గుజ్జారప్ప, నాచేపల్లి దేవరాజు, రమేష్, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, మహిళా విభాగ అధ్యక్షులు ఉమాదేవి అశ్వత్, ప్రధాన కార్యదర్శులు పల్లవి కరేగౌడ్,తిప్పమ్మ మల్లికార్జున, భాగ్యమ్మ శివకుమార్, రైతు విభాగం ప్రధాన కార్యదర్శిలు చాకలి తిప్పేస్వామి, ఎం చంద్రశేఖర్, రాజశేఖర్ మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ లు నరసింహమూర్తి, తిప్పేస్వామి, మాజీ డీలర్ రమేష్, మంజునాథ్, మాజీ వాలంటీర్లు యంజారప్ప, దుర్గేష్, నటరాజు, ఈరన్న స్థానిక నాయకులు మాలింగప్ప, దుర్గప్ప, మంజునాథ్, గురుమూర్తి, రామాంజనేయులు, కరియన్న, హనుమంతరాయప్ప, రంగప్ప, ఈరన్న, దేవరాజు, శివన్న, నియోజకవర్గ అనుబంధ నాయకులు, కార్యకర్తలు, ముఖ్య నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యనమల తనూజ్ జన్మదిన వేడుకలు

**అమడగూరు, మేజర్ న్యూస్:** మండలంలోని దూదరగుట్టపల్లి గ్రామంలో స్నేహితులు, బంధువులు, పెద్దలు సమక్షంలో యనమల తనూజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టినరోజు జరుపుకున్న తనుజ్ మాట్లాడుతూ తనకు చిన్నతనం నుంచి ప్రజాసేవ చేయాలంటే వినలేన మక్కువ అని.. భవిష్యత్తులో తన కుటుంబం తన స్నేహితులతో కలిసి ప్రజాసేవ చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, బంధువులు, పెద్దలు, సీనియర్లు, జూనియర్లు, స్నేహితులు విష్ణు వర్ధన్, ఆర్య, జస్వం త్ ,గంగాధర్, రజిని,వరం సుమంత్, ఉమేష్, సుందర్,శరన్ తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా
# దైవ సేవకుల ఆత్మీయ సదస్సు

**గుమ్మగట్ట ,మేజర్ న్యూస్:** రాయదుర్గం నియోజకవర్గం పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు నిర్వహించు దైవ సేవకుల ఆత్మీయ సదస్సు నిర్వహించడం జరిగింది. రాయదుర్గం నియోజకవర్గం పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బసవరాజు సలహాదారులు కొంతనపల్లి నాగరాజు ఉపాధ్యక్షులు వరప్రసాద్ ప్రెసిడెంట్ హరికృష్ణ వైస్ ప్రెసిడెంట్ మోషే సెక్రెటరీ సతీష్ డానియల్ ట్రెజరర్ మనోహర్ బాబు మండల ప్రెసిడెంట్ విక్రమ్ కుమార్ గుమ్మగట్ట మండలం ప్రెసిడెంట్ సవరప్ప మరియు అనేకమంది దైవ సేవకులు హాజరు కావడం జరిగింది. ముఖ్య వాక్యోపదేశకులుగా హైదరాబాద్ నుండి బ్రదర్ స్టాంటన్ జేమ్స్ రెండవ రాకడ గూర్చిన సెమినార్ ప్రవచనాల నెరవేర్పు సంఘము ఎత్తబడుట యేసు క్రీస్తు న్యాయ సింహాసనం గూర్చిన అంశములను చక్కగా వివరించడం జరిగినది. అదేవిధంగా ముఖ్య అతిథులుగా బ్రదర్ హరీష్, రాయదుర్గం



నియోజకవర్గం పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులందరి తరఫున బ్రదర్ స్టాంటన్ జేమ్స్ మరియు బ్రదర్ హరీష్ సన్మానం చేయడం జరిగినది. అదేవిధంగా బ్రదర్ డేవిడ్ పాల్తూరు అనారోగ్యం కారణంగా అసోసియేషన్ కమిటీ సభ్యులందరి తరపున చిరుకానుక బియ్యం ప్యాకెట్ అందజేయడం జరిగినది. అదేవిధంగా బ్రదర్ జీవన్ బాబు సేవకులను ఉద్దేశించి సేవ పరిచర్యను ఎలాగునా మనం చేయాలి అనేటువంటి విషయాలను పంచుకున్నారు ప్రేమ విందుతో మీటింగ్ నిర్వహించారు.

## కల నెరవేరింది..
# పూర్వజన్మ పుణ్యం.. నా అదృష్టం
### - జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు



**తాడిపత్రి,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలవాలని కోరిక నెరవేరిందని, నా పూర్వజన్మ పుణ్యం నా అదృష్టమని జిల్లా కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు అన్నారు. పుట్టపర్తి జిల్లాలో జరుగుతున్న సత్య సాయి జయంతి వేడుకలకు ప్రధాని నరేంద్ర మోడీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీని మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఆయన ఆనందం వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలుగా పార్టీలో పని చేస్తూ ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్నఈ అవకాశం వచ్చినందుకు చాలా సంతోషకరంగా ఉందని ఆయన తెలిపారు.



## మంత్రి కందుల దుర్గేష్ ని కలసిన పురం జనసేన నాయకులు

**హిందూపురం మేజర్ న్యూస్: -** పుట్టపర్తి సత్యసాయి బాబా శతజయంతి సందర్భంగా గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటక,సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ లేపాక్షి ఆలయాన్ని సందర్శించడానికి విచ్చేసిన సందర్భంగా హిందుపురం జనసేన పార్టీ ఇంచార్జ్ ఆకుల ఉమేష్ , ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన అధికార ప్రతినిధి నిమ్మకాయల రాము, హిందూపురం మండల అధ్యక్షుడు చక్రవర్తి, తదితర జనసేన నాయకులు మంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలకడం జరిగింది.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికను
# సద్వినియోగం చేసుకోండి
### మండల కన్వీనర్ కృష్ణమూర్తి



**అమరాపురం మేజర్ న్యూస్ నవంబర్ 20:** మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఈ కృష్ణమూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ శాసనసభ్యులు ఎం.ఎస్.రాజు మరియు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి నేడు అనగా 21-11-2025 వ తేదీ శుక్రవారం నాడు ఉదయం 11.00 గంటలకు మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందని, ప్రజలు తమ సమస్యలను అర్జీ రూపంలో ఆధార్ నెంబరు మరియు ఫోన్ నెంబర్లను తప్పకుండా నమోదు చేసి ఫిర్యాదులను అందజేయాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారికి..
## ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయుల సన్మానం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జాతీయ విద్య, మైనార్టీ సంక్షేమ దినోత్సవాన్ని ఈనెల 11న జిల్లా స్థాయి కార్యక్రమాన్ని.. విజయవంతంగా నిర్వహించిన.. జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జి. రామసుబ్బారెడ్డి ని.. రాష్ట్ర, జిల్లాస్థాయి ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో గురువారం నగరంలో పూలమాలలు వేసి.. శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యా దినోత్సవం.. ఘనంగా నిర్వహించడం. ఉమ్మడి అనంతపురం జిల్లాకు గర్వ కారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉర్దూ, జిల్లా స్థాయి ఉపాధ్యాయులను.. ఘనంగా సన్మానించడం హర్షనీయమని తెలిపారు.రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి అవార్డు గ్రహీతలను.. సంక్షేమ అధికారి రామ సుబ్బారెడ్డి స్వయంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లాస్థాయి ఉర్దూ ఉపాధ్యాయులు మెహతాజ్, ఎస్. బాబ్జాన్,చిలుకల జయమ్మ, ఆబిదా, సాయిరా,జవేరియా భాను, జిల్లా స్థాయి అవార్డు గ్రహీతలు,డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ (ఉర్దూ రేంజ్) దావూద్ పాల్గొన్నారు.

## జాతీయ రహదాలను
# విస్తరించండి..
### కేంద్రమంత్రికి వినతిపత్రం అందజేసిన మంత్రి సవిత

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:-** శ్రీ సత్యసాయి జిల్లాలోని పలు ప్రాంతాలను కలుపుతూ జాతీయ రహదారులను విస్తరించాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ నీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత కోరారు.
శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో పాల్గొనడానికి విచ్చేసిన కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీని కలిసి పలు విషయాలపై చర్చించారు. హిందూపురం పార్లమెంటు పరిధిలో శరవేగంగా పారిశ్రామికంగా అభివృద్ధి జరుగుతొందని, ముదిగుబ్బ నుంచి పెనుకొండ పావగడ మీద నుంచి చెలికెరీ వరకు వెళ్లే ఇంటర్ స్టేట్ రహదారిని



విస్తరించాలని, అదేవిధంగా సోమందేపల్లి నుండి హిందూపురం , దొడ్బల్లాపురం మీదుగా యాలహంక వరకు వెళ్లే రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా విస్తరించాలని, హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్లే ఎన్హెచ్ 44 జాతీయ రహదారిని ఆరు లైన్ల రహదారిగా విస్తరించాలని కేంద్రమంత్రికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ,శాసన సభ్యులు పాల్గొన్నారు.

## 'సంతకాల సేకరణ' ప్రతులను
# వైసీపీ జిల్లా అధ్యక్షులకు అందజేత

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** కూటమి కుట్రల్లో భాగంగా రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్ లను ప్రైవేటీకరణ చేసే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైయస్సార్ సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన 'కోటి సంతకాల సేకరణ' కార్యక్రమంకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో విశేష స్పందన వస్తోంది. అనంతపురం నగరంలో వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు వైస్సార్ విద్యార్థి విభాగం నాయకులు సంతకాల సేకరణ కార్యక్రమం ముమ్మరంగా పలు కళాశాలల్లో జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులకి మెడికల్ కళాశాలల ప్రైవేటికరణ వల్ల వచ్చే నష్టాలని వివరిస్తూ విద్యార్థుల చేత 14 వేల సంతకాల సేకరణ చేపించి ప్రతులను వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డికి గురువారం సమర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ రాయల్,ప్రధాన కార్యదర్శి సాయి నితిన్ నగర అధ్యక్షులు కైలాష్ ఉపాధ్యక్షులు శివ నగర ప్రధాన కార్యదర్శులు పులి కార్తికేయ, ఫయాజ్,కార్యదర్శులు నరేంద్ర రెడ్డి,గౌరీ, సాయి యాదవ్,బాబా ఇమ్రాన్,లోకేష్, హరీష్,మెహరాజ్,చరణ్,రాహుల్ రెడ్డి,అశోక్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమంలా
# కోటి సంతకాల సేకరణ
### రుద్రంపేట ఎంపీటీసీ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం
### బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 20:** అనంతపురం అర్బన్ నియోజకవర్గం పరిధిలోని రూరల్ మండలం లో ఉన్న రుద్రంపేట పంచాయతీలో ఎంపీటీసీ మహబూబ్ బీ, వైయస్సార్సీపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాదిక్ నేతృత్వంలో కోటి సంతకాల సేకరణ అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేటుపరం చేసి ప్రభుత్వ విద్యను పూర్తిగా ప్రైవేటు పరం చేసేందుకు కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పిలుపుమేరకు పెద్ద ఎత్తున కోటి సంతకాల కార్యక్రమం అత్యంత



విజయవంతంగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతోందని తెలిపారు. రుద్రంపేట పంచాయతీ పంతుల కాలనీనందు వైయస్సార్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు ఎంపీటీసీ మహబూబ్ బీ ఆధ్వర్యంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమముకార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో వైయస్సార్సిపి నాయకులు కార్యకర్తలు, వైయస్సార్సిపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ %వీ ా ా%, సాదిక్ వలి, వార్డు మెంబర్ సుభద్రమ్మ, షేక్ షా వలి, , వెంకట్రాముడు, షాషావలి, కాజా,అక్కమ్మ, జయమ్మ,, ఆరిఫా, సిమ్మి, నాగమణి, పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో అలజడి

## సమ్మె నోటీసు అందించిన కార్మికులు

## నేటి నుంచి సమ్మెలో శానిటేషన్ కార్మికులు




**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 20:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అలజడి మొదలైంది. శుక్రవారం నుంచి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లు నిరవధిక సమ్మెలో వెళుతున్నారు. ఈ సందర్భంగా ఇప్పటికే సమ్మె నోటీసును సంబంధిత అధికారులకు అందించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఆందోళన మొదలైంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి శానిటేషన్ వ్యవహారం ఇప్పటికే అద్వాన్నంగా మారిన నేపథ్యంలో పిడుగు వచ్చి మీద పడినట్లు ఆందోళన కలిగించే విషయానికి సంబంధించి కార్మికులు సమ్మెలోకి వెళుతున్న నేపథ్యంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో శానిటేషన్ మరింత అద్వాన్నంగా మారనుంది. ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు శానిటేషన్ వర్కర్లు నిత్యం పనులు చేస్తున్న నేపథ్యంలోనే ఆసుపత్రి శానిటేషన్ వ్యవహారం అంతంత మాత్రంగా ఉంది. వారు పూర్తి సమ్మెలోకి వెళితే పరిస్థితి మరింతగా అద్వాన్నంగా ఏర్పడే భయం అటు ఆసుపత్రి వర్గాలు ఇటు ఆసుపత్రికి సంబంధించిన ఉన్నతాధికారులకు ఉంది. దీంతో గురువారం సాయంత్రం నగరంలోని టూ టౌన్ సిఐ శ్రీకాంత్ యాదవ్ కార్మికులతో ప్రత్యేకంగా మాట్లాడారు. సమ్మెకు సంబంధించి విరమింప చేసేందుకు వారితో చర్చలు నిర్వహించారు. తమ డిమాండ్లను పరిష్కరించేంతవరకు తాము సమ్మె కొనసాగిస్తామని వారు హెచ్చరించడంతో పరిస్థితి ఏమవుతుందోనని ప్రశ్నార్థకంగా మారింది.



### అధికారులు ఆవిష్కరణలు

## తీసుకువచ్చే విధంగా పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్...** వ్యవసాయ అనుబంధ రంగాలలో పథకాలు, కార్యక్రమాలను ఎలా అమలుచేయాలనే విషయమై సాంకేతికతను అందిపుచ్చుకుని క్షేత్రస్థాయిలో రైతుల వద్దకు తీసుకెళ్లాలని, ఆయా శాఖల అధికారులు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలి.

## టీచ్, టూల్ శిక్షణ కార్యక్రమంను సందర్శించిన: సీఎంఓ చంద్రశేఖర్

**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండలంలోని కూడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీచ్ టూల్ అబ్జర్వర్ లకి జరుగుతున్న రెండు రోజుల టీచ్ టూల్ రిప్రెషర్ ట్రైనింగ్ సెంటర్ను కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్( సీఎంఓ) చంద్రశేఖర్, అసిస్టెంట్ ఏ ఎం ఓ నారాయణస్వామి శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..శిక్షణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని పాఠశాలల్లో ఉపాధ్యాయుల బోధనను పరిశీలన చేసి విద్యాభివృద్ధిలో భాగస్వాములు కావాలని టీచ్ టూల్ అబ్జర్వర్లకు తెలియజేశారు. శిక్షణ కార్యక్రమంలో మండల విద్యాధికారి మహమ్మద్ గౌస్ మరియు మాస్టర్ ట్రైనర్స్ ఓబుళపతి, ఓబన్న మరియు టీచ్ టూల్ అబ్జర్వర్లు పాల్గొన్నారు.





## గోవుల పంపిణీ పై హర్షం

# వ్యక్తం చేసిన బిజెపి నేతలు..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:-** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జన్మదిన శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వందమంది రైతులకు గోవులను పంపిణీ చేయడంపై బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మహిళా దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భగవాన్ సత్యసాయి బాబా శతజయంతి సందర్భంగా రైతులకు ఉచితంగా 100 గోవులను బహుమతిగా అందజేశారు. కార్యక్రమం అనంతరం పుట్టపర్తి బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి జ్యోతి ప్రసాద్, జిల్లా కోశాధికారి సురేంద్రబాబు, పట్టణ అధ్యక్షులు కళ్యాణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక శుభాభినందనలు తెలియజేశారు.

## వీధిలైట్ల సమస్యను పరిష్కరించని పంచాయతి సెక్రెటరీ



**నార్పల మేజర్ న్యూస్:** నార్పల మండల పరిధిలోని గడ్డంనాగేపల్లి గ్రామపంచాయతి ఇప్పటికి చిమ్మ చీకటిలో మగ్గుతుండటం గమనర్హం ఒకవైపు కూటమి ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధిలో భాగంగా ప్రతి పంచాయతీలో వీధిలైట్లు మొదలుకొని పారిశుద్ధ్య పనులవరకు మెరుగైన సేవలు కనపరచాలని తద్వారా పంచాయితిని మెరుగైన స్థానంలో ఉంచాలని నిధులను సమకూరుస్తుంటే మరొకవైపు నిధులు ఉన్నా కూడా గ్రామాలలో వీధిలైట్లు వెయ్యకుండా నిమ్మకు నీరెక్కినట్లు విధులు నిర్వర్తిస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. వీధిలైట్ల సమస్య గురించి సదరు పంచాయతీ సెక్రెటరికి గ్రామస్తులు పలుమార్లు విన్నవించినప్పటికీ సంబంధిత సెక్రెటరీ కాలయాపన చేస్తుండటం విశేషం. గ్రామంలో వీధిలైట్లు లేక గ్రామ ప్రజలు బయటకు రావడానికి భయాందోళన చెందుతున్నారు. అలాగే గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్య పనులు, చేపట్టక, గ్రామమంతా, అస్తవ్యస్తంగా, ఉండటం పంచాయతీ సెక్రెటరీ విధులకు నిలువెత్తు నిదర్శనంగా ఈ గ్రామం ఉందని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత సెక్రెటరీ వీధిలైట్లు, పారిశుద్ధ్య పనులు మరియు డ్రైనేజీ పనుల పైన దృష్టి పెట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సిఆర్ఎంటిలను, స్థానికంగా

# క్లస్టర్లలో కేటాయించాలి

**కూడేరు మేజర్ న్యూస్:** సమగ్ర శిక్ష లో గత 13 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న క్లస్టర్ మొబైల్ రిసల్ట్ టీచర్లను స్థానిక మండలం మరియు స్థానిక క్లస్టర్లలో కేటాయించాలని సిఆర్పిలసంక్షేమ సంఘం జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం ద్వారా మణివి చేయడం జరిగినది.సిఆర్పిల నియామకం స్థానిక క్లస్టర్ పరిధి,మండల పరిధిలో నియమించడం జరిగిందని. నేడు క్లస్టర్లను కుదించడంతో మిగిలిన సిఆర్ఎంటి లను సుదూర ప్రాంతాలకు దాదాపు నూరు నుంచి 150 కిలోమీటర్ల దూరం ఉన్న మండలాల క్లస్టర్ కేటాయిస్తూ అధికారులు సన్నాహాలు చేస్తున్నడంతో వారు ఒక్కసారిగా తీవ్ర ఇబ్బందులకు గురై గురువారం అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారికి వారి ఆవేదన వ్యక్తం చేయడం జరిగినది. ప్రభుత్వం నుండి గౌరవ వేతనం తప్ప ఎటువంటి అల వెన్నులుమాకువర్తించకపోవడంతో పాటు, సుదూర ప్రాంతాలకు వెళ్లి ఉద్యోగం చేయడంచాలాకష్టతరంగా మారిందని వాపోయారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మయ్య, నరసింహమూర్తి,నాగేంద్ర, విద్య ,రామాంజనమ్మ, వెంకటరమణ ,లాజరయ్య తదితరులు పాల్గొన్నారు.



## పునరుద్ధరణ పోరాట సమితి సభ్యులు వాల్మీకి నీరగంటి శ్రీనివాసులు 5000 రూపాయలు ఆర్థిక సాయం



**గుమ్మగట్ట ,మేజర్ న్యూస్:** గుమ్మగట్ట మండలం, సిరిగేదొడ్డి వద్ద నిన్న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నాయకులమహేష్ మృతి చెందడం జరిగింది.. విషయం తెలుసుకున్న ఎస్టి రిజర్వేషన్ పునరుద్ధరణ పోరాట సమితి సభ్యులు,వాల్మీకి నీరుగంటి శ్రీనివాసులు అతనికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు నగదు, మట్టి ఖర్చులకులి ఇచ్చి ప్రగాఢ సంతాపం తెలియజేసి నివాళులర్పించారు... సంతాపం తెలియజేసిన వాళ్లలో నీరుగంటి శ్రీనివాసులు వెంకటేశులు నాయకుల నాగయ్య అంజనప్ప కేపీ దొడ్డి లింగరాజు నాయకుల చంద్ర తదితరులు సంతాపం తెలియజేశారు

# తమను బ్లాక్‌మెయిల్ చేస్తూ ఇబ్బందులు పెడుతున్నారు..

### నా భర్త ఆచూకీ తెలియజేయండి.. సార్

### తిరుమలేష్, ప్రియాంక, శారద, ఉమాల నుండి తమకు ప్రాణహాని ఉంది

### మీడియా ఎదుట వాపోయిన బాధితురాలు పుష్ప శ్రీరాములు



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** తన భర్త శ్రీరాములను కిడ్నాప్ చేశారని, జిల్లా ఎస్పీ న్యాయం చేయాలంటూ కోవూర్ నగర్‌కు చెందిన పుష్ప శ్రీరాములు అనే మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలోని స్థానిక ఏపీ ఎన్జీవో భవనంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అనంతపురంలోని కొవూర్ నగర్‌కు చెందిన పుష్ప శ్రీరాములు గత కొన్ని ఏళ్లుగా బెంగళూరులో స్థిరపడ్డారు. కల్పవృక్ష డెవలప్మెంట్ ఆర్గనైజేషన్‌ను ఏర్పాటు చేసి, వివిధ ప్రాజెక్టుల ద్వారా వచ్చిన లాభాలలో తమ సంస్థలో పెట్టుబడులు పెట్టిన వారికి వచ్చిన లాభాల్లో సగం వాటా.. ఇస్తూ వచ్చామన్నారు. ఇలా తిరుమలేష్, ప్రియాంక, శారద, ఉమా, మరికొంతమందితో కలిసి తమకు ఇవ్వాల్సిన డబ్బు ఇవ్వలేదంటూ.. తప్పుడు ఆరోపణలు చేశారని వాపోయారు. తాము వారికి చెల్లించిన డబ్బును రికార్డులతో సహా తమతో ఉన్నాయన్నారు. వారికి చెల్లించిన ప్రతి రూపాయి బ్యాంక్ ద్వారానే చెల్లించామని తెలియజేశారు. కేవలం రూ.15లక్షలు ఇవ్వాల్సి ఉండగా.. కోట్ల రుపాయలు ఇవ్వాలంటూ నిత్యం ఇబ్బందులు పెడుతున్నారన్నారు. దీనిపై కర్ణాటకలోనూ కేసులు నమోదు చేశారని, వారికి ఇవ్వాల్సిన డబ్బు ఇస్తామన్న తన భర్త శ్రీరాములను బ్లాక్మెయిల్ చేశారన్నారు. రెండు రోజుల క్రితం అనంతపురంలోని కోవూరు నగర్‌లో ఉన్న ఇంటికి కొంతమంది వచ్చి తన భర్త శ్రీరాములను కిడ్నాప్ చేసి బలవంతంగా తీసుకెళ్లారన్నారు. ఇప్పటివరకు తన భర్త ఆచూకీ తెలియటం లేదని, దీనిపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తానన్నారు. జిల్లా ఎస్పీ తనకు న్యాయం చేయాలని కోరారు. అలాగే తమపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై పరువు నష్టం కింద కేసు నమోదు చేస్తానని ఆమె హెచ్చరించారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీని, దివ్య ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్, బీజేపీ నాయకుడు పరిగి వేణుగోపాల్‌రావు



**పరిగి మేజర్ న్యూస్:** పరిగి వేణుగోపాల్‌రావు, ప్రధానమంత్రి మోడీని మర్యాదపూర్వకంగా కలిశారు పుట్టపర్తిలో జరుగుతున్న శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలకు విచ్చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీని, దివ్య ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్, బీజేపీ నాయకుడు పరిగి వేణుగోపాల్‌రావు మర్యాదపూర్వకంగా కలసి నమస్కరించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లను కూడా ఆయన కలిశారు. ప్రధానమంత్రిని సమీపంగా చూడడం సంతోషమని, బీజేపీ బలోపేతానికి, హిందూ సంరక్షణకు కట్టుబడి ఉంటానని వేణుగోపాల్‌రావు తెలిపారు.

## బాలుల హక్కుల పరిరక్షణకోసం

# ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**-ఆర్డిటి మహిళా సాధికారత డైరెక్టర్ డాక్టర్ విశాల ఫెర్రెర్**

**-ఆర్ డి టి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ బాలల దినోత్సవం వేడుకలు**

**రాప్తాడు మేజర్ న్యూస్ :** బాలుల హక్కుల పరిరక్షణకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆర్.డి.టి మహిళా సాధికారత డైరెక్టర్ డాక్టర్ విశాల ఫెర్రెర్ అన్నారు . మండల పరిధిలోని పంగల్ రోడ్డులో ఉన్న ఆర్డిటి సమ్మిళిత ఉన్నత పాఠశాలలో గురువారం అంతర్జాతీయ బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్.డి.టి మహిళా సాధికారత డైరెక్టర్ డాక్టర్ విశాల ఫెర్రెర్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ అరుణ కుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలలు మన జాతీయ సంపద అని వారిని కాపాడవలసిన భాద్యత ప్రతి ఒక్కరిది అని అలాగే బాలలు కుడా తమ హక్కులను ,భాధ్యతలను తెలుసుకొని నేటి బాలలే రేపటి పౌరులు అన్నట్టుగా భవిషత్తు లో ప్రతి ఒక్కరు అత్యన్నత స్థాయికి





ఎదగాలని సూచించారు ప్రస్తుత సమాజంలో ఎదురైయ్యే సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆర్ డి టి సంస్థ బాలల హక్కుల పరిరక్షణ కోసం ముందస్తు చర్యగా అన్ని ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలని ఏర్పాటు చేసి పిల్లలకు మరియు తల్లిదండ్రులకు ప్రస్తుత సమాజంలో పిల్లలకున్న సమస్యల పట్ల అవగాహన కల్పిస్తున్నదని తెలిపారు. పిల్లలు సురక్షితంగా, గౌరవంతో పెరిగే వాతావరణం కల్పించడం మన బాధ్యత అని. పిల్లల ప్రతి రోజును వారి హక్కుల రోజుగా మార్చేందుకు మనందరం కృషి చేయాలని తెలిపారు . ఐసిడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ అరుణ కుమారి మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ ఉమ్మడి అనంతపురం జిల్లాలో బాలల సంరక్షణ కేంద్రాలలో చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలు ఏర్పాటు చేసి, పిల్లల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం, ప్రతి గ్రామంలో బాల్యవివాహాల నిర్మూలనకు శ్రద్ధ చూపడం ఎంతో అభినందనీయం అని ప్రశంసించారు. చివరిగా నిర్వహించిన ఆటల పోటిలలో గెలుపొందిన చిన్నారులకు ముఖ్య అతిథుల చేత బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ అర్చన, డైరెక్టర్స్ మహమ్మద్ రఫీక్ , సీభారాణి, ఆర్ డి టి కోఆర్డినేటర్స్ ఆదినారాయణ,హనుమంతు, కౌన్సిలర్ చరిత ఫెర్రెర్, ప్రిన్సిపాల్ ఎర్రిస్వామి, ఉపాధ్యాయులు మరియు చిన్నారులు పాల్గొన్నారు.



## ఇప్పేరు చెరువు నుండి నాగిరెడ్డిపల్లికి

# పిల్ల కాలవ ద్వారా నీరు విడుదల

**కృతజ్ఞతలు తెలియజేసిన నాగిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు.**

**కూడేరు మేజర్ న్యూస్:-** కూడేరు మండలం ఇప్పేరు చెరువు నుండి నాగిరెడ్డిపల్లి గ్రామనకు పిల్ల కాలువ ద్వారా నీరును విడుదల చేయడంతో నాగిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇప్పేరు చెరువు నుండి పి.నాగిరెడ్డిపల్లి చెక్ డ్యామ్ లకు నీరు విడుదల చేయడం, పశువులకు గొర్రెలకు, రైతుల బోరుబావులకు ఎంతో మేలు జరుగుతుందని.పి.నాగిరెడ్డిపల్లి, గ్రామప్రజలు పయ్యావుల సోదరులకు ఎంతో రుణపడి ఉంటామని తెలియ జేశారు.



## పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని నందలపాడులో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి గురువారం పర్యటించారు.పర్యటనలో భాగంగా ప్రజలను పలకరిస్తూ మంచి,చెడులను అడిగి తెలుసుకున్నారు.అలాగే వార్డులో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా సమస్యలను వెంటవెంటనే పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సచివాల అధికారులు, కూటమినాయకులు, టిడిపి కౌన్సిలర్లు, జేసీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు అనంతపురం రూరల్ మండల ప్రజా దర్బార్

**– ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్న సునీతమ్మ ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండల ప్రజా సమస్యల పై వినతుల స్వీకరణ, పరిష్కారం కోసం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ శుక్రవారం నగరంలోని బుడ్డప్పనగర్ లోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించనున్నారు. రూరల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో రాసుకుని.. ఆధార్ కార్డు తీసుకుని, మీ ఫోన్ నెంబర్ తో హాజరుకావాలని ఎమ్మెల్యే కార్యాలయం నుంచి గురువారం ప్రకటన విడుదల చేశారు



## గుడిబండ డిప్యూటీ ఎంపీడీవో గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ప్రకాష్.

**గుడిబండ, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో గుడిబండ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ప్రకాష్ ను గురువారం ఉన్నతాధికారులు డిప్యూటీ ఎంపీడీవో గా ఆయనను నియమించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో ప్రకాష్ మాట్లాడుతూ, గుడిబండ ప్రజలకు అన్నివేళలా అందుబాటు లో ఉంటూ, ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవో గా ప్రకాష్ పదవి బాధ్యతలు చేపట్టడంతో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజలు హర్ష వ్యక్తం చేశారు.



# సంవత్సరం పాటు 40 మందికి టోకరా

**నెక్సా రాజేష్‌కి రిమాండ్!!**
**ఐదు కోట్ల మోసం వెలుగులోకి ,**
**వన్‌టౌన్ సీఐ వెంకటేశ్వర్లు**
**వేగవంతమైన విచారణ!!**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** గుత్తి రోడ్‌లోని నెక్సా కార్ల షోరూం పేరుతో భారీ మోసాన్ని నడిపిన యజమాని రాజేష్ చివరకు గట్టిగా దొరికాడు. గత సంవత్సరం నుంచి కొత్త కారు బుకింగ్ పేరిట 40 మందికి పైగా కస్టమర్ల వద్ద నుంచి సుమారు ఐదు కోట్ల రూపాయలు వసూలు చేసినా%ూ% వారికి వాహనాలు ఇవ్వకుండా కాలయాపన చేసినట్టు బయటపడింది. ఈ వ్యవహారంపై మొదట ముగ్గురు బాధితులు ఫిర్యాదు చేయగా, వన్‌టౌన్ సీఐ వెంకటేశ్వర్లు తీవ్రంగా పరిగణిస్తూ కేసు తీసుకున్నారు. విచారణలో రాజేష్ భారీగా డబ్బులు వసూలు చేసి కార్లు అందించకపోవడం స్పష్టమవడంతో చీటింగ్ కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ముగ్గురు ఫిర్యాదుదారులు చెల్లించిన మొత్తం మాత్రమే ?27 లక్షలు కాగా%ూ% అసలైన బాధితుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, “ఎవరైనా మోసపోయిన వారు ఉంటే ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలి అని ప్రతి ఫిర్యాదుపై కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో విచారణ చేస్తాం” అని స్పష్టం చేశారు. గుత్తి రోడ్ లోని,అనంతపురం కార్ల మార్కెట్‌లో కలకలం రేపుతున్న ఈ మోసం కేసుపై ప్రజలు, కస్టమర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా%ూ% భవిష్యత్తులో ఇలాంటి మోసాలను అరికట్టాలంటే అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఐదుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్

**-రూ.76,110 నగదు,52 పేక ముక్కలు, 7సెల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం**



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి రూరల్ పోలీసులు ఐదుగురు పేకాటరాయుళ్లను గురువారం అరెస్టు చేశారు.పోలీసుల వివరాల మేరకు తాడిపత్రి మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామ పరిసరాల్లో పేకాట స్థావరంపై సిఐ శివగంగాధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. దాడుల్లో భాగంగా ఆరుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.76,110 నగదు,52 పేక ముక్కలు,7 సెల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ శివగంగాధర్ రెడ్డి తెలిపారు.

## భారత ప్రధాని నరేంద్ర మోడీని కలిసిన ప్రతి చంద్రశేఖర్



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** భారత ప్రధాని నరేంద్ర మోడీ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు పుట్టపర్తికి విచ్చేసిన సందర్భంగా జనసేన పార్టీ పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రధాని మోడీని కలవడం పట్ల పత్తి చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ డబల్ ఇంజన్ ప్రభుత్వంతో అభివృద్ధిలో దూసుకుపోతొందన్నారు.

## ఇంటింటి చెత్త సేకరణ పై

# ప్రత్యేక దృష్టి సారించండి

**- జిల్లా పరిషత్ అధికారి శివశంకర్**

**రాప్తాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పుల్లలరేవు గ్రామంలో పంచాయతీ సిబ్బంది ఇంటింటికి చెత్త సేకరిస్తున్న కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ అధికారి శివశంకర్ ఎంపీడీవో విజయలక్ష్మి లు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా శివ శంకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా పంచాయతీ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని పంచాయతీ అధికారులు పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామపంచాయతీలో మౌలిక వసతులు కల్పించాలన్నారు . చెత్త నుండి సంపద తయారీ విధానం పై అధికారులు పర్యవేక్షించాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు గ్రామ పంచాయతీల అభివృద్ధిపై నిర్లక్ష్యం వహించకుండా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులుఅచ్యుతానంద బాబు ,పంచాయతీ కార్యదర్శి మహబూబ్ జాన్ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

